వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం – మననేత్రం
Follow
పేజీలు 10
సోమవారం, జనవరి 12, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## చైనా మాంజా చుట్టుకుని తీవ్రంగా గాయపడిన టెక్కీ

నిషేధిత చైనా మాంజా మరో ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి నుంచి హఫీజ్‌పేటకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న చైతన్య అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ చేతికి మాంజా చుట్టుకోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఆయన చేయి తెగింది. గమనించిన స్థానికులు వెంటనే బాధితుడిని మాదాపూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. చైనా మాంజాను ప్రభుత్వం నిషేధించినప్పటికీ, అవగాహన లోపంతో కొందరు వినియోగిస్తుండటంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. పతంగులు ఎగురవేసే సమయంలో మాంజా తెగి రోడ్లపై గాలిలో వేలాడుతూ వాహనదారులకు ముప్పుగా మారుతోంది. చైనా మాంజా కారణంగా గతంలో పలువురు ప్రాణాలు కూడా కోల్పోయారు. దీంతో దేశంలో చైనా మాంజాపై ప్రభుత్వాలు నిషేధం విధించాయి. అయినప్పటికీ వీటి అమ్మకాలు జరుగుతున్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో చిన్నా పెద్దా పతంగులు ఎగురవేస్తూ ఆనందిస్తున్న సమయంలో ఈ చైనా మాంజా వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.

## తెలంగాణలో ఈబీసీల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌కు వినతి

ఈబీసీల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వశాఖ అవసరమని ఈబీసీ సంక్షమ సంఘం డిమాండ్

అగ్రవర్ణ పేద కుటుంబాలకు కూడా అన్ని సంక్షమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి

ఈబీసీ విద్యార్థుల కోసం స్టడీ సర్కిళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు కోరింపు

సీఎం కార్యాలయానికి వినతిపత్రం సమర్పించిన ఈబీసీ సంక్షమ సంఘం నేతలు

సామాజిక సమానత్వం దిశగా ఈబీసీలకు ప్రత్యేక గుర్తింపు అవసరమని అభిప్రాయం



## సోమనాథ్ పునర్‌నిర్మాణాన్ని వ్యతిరేకించిన శక్తులు
# ఇప్పటికీ క్రియాశీలమే : ప్రధాని

విధ్వంస భావజాలానికి ఎదురుగా ఐక్యతే శక్తి అని 'స్వాభిమాన్ పర్వ్' నుంచి మోదీ పిలుపు

ఖడ్గంతో కాదు, సంస్కృతి బలంతోనే దేశం ముందుకు సాగిందన్న ప్రధాని వ్యాఖ్య

విద్వేష రాజకీయాలను తిప్పికొట్టాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

సోమనాథ్ చరిత్ర పరాజయానికి కాదు, పునర్‌నిర్మాణ విజయానికి ప్రతీక అని స్పష్టం

శౌర్యయాత్రతో అమరవీరులకు నివాళి, జాతీయ ఆత్మగౌరవానికి నూతన సందేశం

సోమనాథ్: వెయ్యేళ్ల చరిత్ర కలిగిన సోమనాథ్ మందిరం కథ విధ్వంసం లేదా పరాజయానికి చిహ్నం కాదని, అది నిరంతర పునర్‌నిర్మాణం, విజయం, ఆత్మగౌరవానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఖడ్గం మొనతో ప్రజల హృదయాలను గెలుచుకోలేమని పేర్కొంటూ, విద్వేషం, విధ్వంస భావజాలం ఎప్పటికీ ఓడిపోతుందనే చరిత్రను సోమనాథ్ ఆలయం ప్రపంచానికి చాటిచెబుతోందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సోమనాథ్ ఆలయ పునర్‌నిర్మాణాన్ని వ్యతిరేకించిన శక్తులు నేటికీ మన మధ్యే ఉన్నాయని, అందువల్ల దేశ ప్రజలు అప్రమత్తంగా, ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

గుజరాత్‌లోని గిర్ సోమనాథ్ జిల్లాలో ఉన్న ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని ప్రధాని మోదీ ఆదివారం దర్శించుకున్నారు. మహాశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ సమీపంలోని సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్'లో పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో వేలాది మంది భక్తులను ఉద్దేశించి

(మిగతా 2వ పేజీలో)



# అన్ని వర్గాలకూ ద్రోహం చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం: కేటీఆర్



## ప్రజలను మోసం చేస్తామని చెప్పే అధికారంలోకి వచ్చిన సీఎం

హామీల వర్షం కురిపించి అమలులో పూర్తిగా విఫలం

రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులందరికీ అన్యాయం

కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో వ్యాపారాలు క్షణత

పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదు

## సంక్రాంతి రద్దీ: చర్లపల్లి-అనకాపల్లి మధ్య మరో 3 ప్రత్యేక రైళ్లు





## జమ్మూ కశ్మీర్‌లో పాకిస్థాన్ డ్రోన్లపై
# భారత సైన్యం కాల్పులు

## మంత్రి కోమటిరెడ్డి పరిస్థితి చూస్తే జాలేస్తోంది: హరీశ్‌రావు



రేవంత్ నడుపుతోంది సర్కారా? సర్కస్ కంపెనీనా? అంటూ హరీశ్ రావు ఫైర్

కోమటిరెడ్డికి తెలియకుండానే సినిమా టికెట్ రేట్లపై జీవోలు వస్తున్నాయని విమర్శ

సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీని మరిచారని ఆరోపణ

టికెట్ల దందా వెనుక ఓ రాజ్యాంగేతర శక్తి ఉందని సంచలన వ్యాఖ్యలు

ఈ వ్యవహారంపై గవర్నర్ విచారణ జరపాలని డిమాండ్



## అభివృద్ధే లక్ష్యం: భట్టి విక్రమార్క

### అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, సింగరేణి పరిరక్షణ, రామగుండంలో పవర్ ప్లాంట్‌కు కేబినెట్ ఆమోదం

గోదావరిఖని/ములుగు: గత పాలకుల మాదిరిగా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయబోమని, అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టి 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని భట్టి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ప్రతి నియోజకవర్గంలో సుమారు 3,500 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు చెప్పారు. కులం, మతం, పార్టీ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని వెల్లడించారు. రామగుండం ప్రాంత అభివృద్ధికి కీలకంగా 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్‌కు రాష్ట్ర కేబినెట్ ఆమోదం లభించిందని, త్వరలోనే తిరిగి వచ్చి శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి సంస్థ అభివృద్ధి, పరిరక్షణకు

(మిగతా 2వ పేజీలో)

## నెలాఖరులోగా ఎస్ఎల్‌బీసీ
# సొరంగపనుల పునఃప్రారంభం

### డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో వెంటనే పనులు మొదలుపెట్టాలి: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్, జనవరి 11 : శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో పనులను ఈ నెలాఖరులోగా ప్రారంభించాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ పనుల పురోగతిపై ఆదివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సొరంగంలో ఇరువైపులా టన్నెల్ బోరింగ్ మెషీన్లు తొలగించిన నేపథ్యంలో, ఇక ఆలస్యం చేయకుండా డీబీఎం (డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ మోడల్) విధానంలో పనులను పునఃప్రారంభించాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత

(మిగతా 2వ పేజీలో)



# మేడారం మన గుండెచప్పుడు

### సమ్మక్క-సారలమ్మ జాతర వైభవాన్ని ప్రపంచానికి చాటుతాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ములుగు/తాడ్వాయి, జనవరి 11 : ఆదివాసీ సంప్రదాయాలు, విశ్వాసాల పునాదిపై నిలిచిన సమ్మక్క--సారలమ్మ జాతర వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు మేడారం జాతరేనని ఆయన పేర్కొన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి భట్టి విక్రమార్క ములుగు జిల్లా మేడారంలో పర్యటించారు. దేవస్థానం అభివృద్ధి పనులతో పాటు జంపన్న వాగు, ఆర్టీసీ ప్రాంతం, కూడళ్ల సుందరీకరణ పనులను పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం హరిత హోటల్‌లో మీడియాతో మాట్లాడారు. ఆదివాసీ గిరిజనుల విశ్వాసాలు, నమ్మకాలు దెబ్బతినకుండా దేవస్థానం పరిసరాల్లో శాశ్వత నిర్మాణాలు చేపట్టామని భట్టి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, జాతరకు వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యాలు అందేలా

(మిగతా 2వ పేజీలో)

# సోమనాథ్ పునర్నిర్మాణాన్ని వ్యతిరేకించిన శక్తులు ఇప్పటికీ క్రియాశీలమే : ప్రధాని



ప్రసంగించారు. సోమనాథ్ మందిరంపై లెక్కలేనన్ని దాడులు జరిగాయని, ఆ దాడులకు మతపరమైన విద్వేషమే మూలకారణమని ప్రధాని గుర్తు చేశారు. వెయ్యేళ్ల క్రితం జరిగిన దాడి కేవలం సంపద లూటీ కోసమే కాదని, గర్భాలయంలోని శివలింగాన్ని ధ్వంసం చేయడం ద్వారా ఒక సంస్కృతిని చెరిపివేయాలనే ఉద్దేశంతోనే జరిగిందన్నారు. అయితే ఆ నిజాలను దాచిపెట్టి, చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు అప్పట్లోనే మొదలయ్యాయని, విద్వేషం, ఉగ్రవాద చరిత్రను కప్పిపుచ్చేందుకు కుట్రలు సాగాయని మోదీ వ్యాఖ్యానించారు. నిజంగా మతంపై విశ్వాసం ఉన్నవారు ఎప్పటికీ ఉగ్రవాద భావజాలాన్ని సహించరని, బుజ్జగింపు రాజకీయాలను నమ్ముకున్నవారే మతపరమైన ఉగ్రవాదం ముందు తలవంచుతారని ఆయన విమర్శించారు. స్వాతంత్ర్యానంతరం సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణానికి ప్రతిజ్ఞ చేశారని, అయితే అప్పటి పాలకుల నుంచి తీవ్ర అడ్డంకులు ఎదురయ్యాయని ప్రధాని గుర్తు చేశారు. 1951లో ఆలయ ప్రారంభోత్సవానికి తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ హాజరుకావద్దని ఒత్తిళ్లు వచ్చినప్పటికీ, ఆయన వాటిని లెక్కచేయకుండా ఆలయాన్ని ప్రారంభించారని వివరించారు. ఆ రోజుల్లో ఆలయ నిర్మాణాన్ని వ్యతిరేకించిన శక్తులే నేడు మరో రూపంలో దేశాన్ని బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తున్నాయని, కత్తులు, దాడుల స్థానంలో కుట్రలు, చిచ్చుపెట్టే రాజకీయాలతో సమాజాన్ని విభజించాలని చూస్తున్నాయని హెచ్చరించారు. స్వలాభం కోసం దేశాన్ని ముక్కలుగా చేయాలనుకునే ఈ దుష్టశక్తులను ప్రజల ఐక్యతతోనే ఓడించాలని పిలుపునిచ్చారు. గజనీ మహమ్మద్ 1026లో సోమనాథ్‌పై దాడి చేసినప్పటి నుంచి ఔరంగజేబ్ పాలన వరకూ ఎన్నోసార్లు ఈ మందిరం విధ్వంసానికి గురైందని, ఆలయాన్ని మసీదుగా మార్చేందుకు కూడా ప్రయత్నాలు జరిగాయని మోదీ గుర్తుచేశారు. అయినప్పటికీ ప్రతిసారి శివశక్తులే ఆలయాన్ని మళ్లీ నిర్మించుకున్నాయని, మాల్వా రాణి అహిల్యాభాయి హోల్కర్ వంటి మహానుభావులు ఈ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. విదేశీ దురాక్రమణదారులు శతాబ్దాల పాటు భారతదేశాన్ని ధ్వంసం చేయాలని ప్రయత్నించినా, దేశం ఎప్పటికీ వారి ఎదుట తలవంచలేదని స్పష్టం చేశారు. సోమనాథ్ మందిరాన్ని రక్షించేందుకు వీర్ హమీర్‌జీ గోహిల్, వేగ్దాజీ భిల్ వంటి యోధులు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. విదేశీ దాడుల నుంచి ఆలయాన్ని కాపాడేందుకు వీరమరణం పొందిన యోధులను స్మరిస్తూ సోమనాథ్ పట్టణంలో 108 అశ్వాలతో శౌర్యయాత్ర నిర్వహించారు. ఈ యాత్రను ప్రధాని మోదీ ఢమరుకం మోగించి ప్రారంభించారు. వందలాది భక్తులు ఢమరుక నాదాలతో ముందుకు సాగగా, మేలుజాతి అశ్వాలు ఠీవీగా యాత్రకు శోభనిచ్చాయి. శంఖ్ సర్కిల్ నుంచి వీర్ హమీర్‌జీ గోహిల్ సర్కిల్ వరకు దాదాపు కిలోమీటర్ మేర ఈ శౌర్యయాత్ర కన్నులపండువగా సాగింది. ఇరువైపులా బారులు తీరిన భక్తులు పూలవర్షం కురిపించగా, శివభక్తులు, కళాకారులు సంప్రదాయ నృత్యాలతో యాత్రను మరింత వైభవంగా మార్చారు. డ్రోన్ల ద్వారా ఆలయ చరిత్రను చూపించిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సోమనాథ్ ఆలయాన్ని దర్శించుకోవడం తనకు దేవుడిచ్చిన గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నానని ప్రధాని మోదీ అనంతరం 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. దేశ చరిత్ర, సంస్కృతి, ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు ఐక్యతే ప్రధాన ఆయుధమని ఆయన సందేశం స్పష్టంగా ప్రతిధ్వనించింది.

# అన్ని వర్గాలకూ ద్రోహం చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం: కేటీఆర్

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిజాయితీ కలిగిన మోసగాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. మోసం చేసేవారికే ప్రజలు అధికారం అప్పగిస్తారని ముందే చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి, ఇప్పుడు అదే విధానాన్ని అమలు చేస్తూ తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రెట్టింపు పెన్షన్లు, రైతుబంధు కొనసాగింపు, దళితబంధు, రెండు లక్షల ఉద్యోగాలు, పీఆర్సీ వంటి అనేక హామీలను ఇచ్చి, వాటిలో ఒక్కటిని కూడా సక్రమంగా అమలు చేయలేదని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులు, రైతు కూలీలు, కౌలుదారులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇలా అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. హామీల అమలులో వైఫల్యం కారణంగా రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు దిగజారాయని, వ్యాపారాలు తగ్గిపోయాయని పేర్కొన్నారు. ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం గందరగోళం, అస్థిరతను సృష్టిస్తోందని అన్నారు. రేవంత్‌రెడ్డికి తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలు రాకపోయినా, ఆయనకు బాగా వచ్చిన ఏకైక భాష బూతుల భాష మాత్రమేనని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి హోదాకు తగిన భాష, ప్రవర్తన లేకుండా మాట్లాడటం రాష్ట్ర ప్రతిష్ఠను దిగజారుస్తోందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బండ్లగూడ మాజీ మేయర్ లతాప్రేమ్‌గౌడ్ ఆమె అనుచరులతో కలిసి తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కనిపిస్తే ధైర్యం వస్తుందని ప్రజలు భావిస్తారని, రాష్ట్రంలో పరిస్థితులు దిగజారడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని విమర్శించారు. కాంగ్రెస్‌లో చేరిన ఫిరాయింపు ఎమ్మెల్యేల పరిస్థితి దయనీయంగా మారిందని, నియోజకవర్గాల్లో వారికి ప్రజల నుంచి మద్దతు లేకుండా పోయిందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు బీజేపీ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధితో, కాంగ్రెస్ పార్టీ 24 నెలల అసమర్థ పాలనను ప్రజలు పోల్చి చూస్తున్నారని తెలిపారు. కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో



ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపే నిలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పార్టీ నేతలతో జరిగిన పురపాలక ఎన్నికల సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో సమష్టిగా పోరాడి కాంగ్రెస్‌పై ఘన విజయం సాధించాలని పిలుపునిచ్చారు. బీజేపీకి క్షేత్రస్థాయిలో బలం లేదని, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నుంచి సర్పంచ్ ఎన్నికల వరకూ ప్రజలు బీఆర్ఎస్‌కే మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కేవలం గాలివాటమేనని, తెలంగాణలో ఆ పార్టీకి పటిష్టమైన బేస్ లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఈబీసీల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి వినతి

**ఈబీసీల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వశాఖ అవసరమని ఈబీసీ సంక్షమ సంఘం డిమాండ్**

**అగ్రవర్ణ పేద కుటుంబాలకు కూడా అన్ని సంక్షమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి**

**ఈబీసీ విద్యార్థుల కోసం స్టడీ సర్కిళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు కోరింపు**

**సీఎం కార్యాలయానికి వినతిపత్రం సమర్పించిన ఈబీసీ సంక్షమ సంఘం నేతలు**

**సామాజిక సమానత్వం దిశగా ఈబీసీలకు ప్రత్యేక గుర్తింపు అవసరమని అభిప్రాయం**

హైదరాబాద్ : తెలంగాణలో ఈబీసీల అభివృద్ధికి ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక మంత్రిత్వశాఖను కూడా ఏర్పాటు చేయాలని ఈబీసీ సంక్షమ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఈబీసీ సంక్షమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం అమలవుతున్న సంక్షమ పథకాలు అగ్రవర్ణ పేద కుటుంబాలకు కూడా వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఈబీసీలకు ప్రత్యేక గుర్తింపు కల్పించకపోతే అభివృద్ధి ఫలాలు వారికి అందకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈబీసీలలోని పేద విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించాలని సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ప్రభుత్వ పరంగా మద్దతు అందాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఉపాధి, విద్య, సంక్షమ రంగాల్లో ఈబీసీలకు న్యాయం జరిగేలా ప్రత్యేక విధానాలు రూపొందించాలని కోరారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న ఈబీసీ వర్గాల సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు సూచించేందుకు కమిషన్ ఏర్పాటు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈబీసీల సంక్షమం కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డి పరిస్థితి చూస్తే జాలేస్తోంది: హరీశ్

**రేవంత్ నడుపుతోంది సర్కారా? సర్కస్ కంపెనీనా? అంటూ హరీశ్ రావు ఫైర్**

**కోమటిరెడ్డికి తెలియకుండానే సినిమా టికెట్ రేట్లపై జీవోలు వస్తున్నాయని విమర్శ**

**సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీని మరిచారని ఆరోపణ**

**టికెట్ల దందా వెనుక ఓ రాజ్యాంగేతర శక్తి ఉందని సంచలన వ్యాఖ్యలు**

**ఈ వ్యవహారంపై గవర్నర్ విచారణ జరపాలని డిమాండ్**

హైదరాబాద్ : తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిస్థితి చూస్తుంటే జాలేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా, ఉంటే ఎవరి నియంత్రణలో ఉందనే అనుమానాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు. ఒక శాఖకు మంత్రిగా ఉన్న వ్యక్తికి తెలియకుండానే ఆ శాఖలో కీలక నిర్ణయాలు జరిగిపోవడం, జీవోలు విడుదల కావడం దారుణమని విమర్శించారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు జీవో బయటకు వస్తే, ఆ శాఖ మంత్రి అయిన కోమటిరెడ్డి 'నాకు తెలియదు, నా దగ్గరికి ఫైల్ రాలేదు' అని నిస్సహాయత వ్యక్తం చేయడం ప్రభుత్వంలో పాలన ఏ స్థాయిలో ఉందో చెబుతోందన్నారు. "శాఖ ఒకరిది, పెత్తనం మరొకరిది అన్నట్లుగా ఉంది. పలు శాఖలకు తానే మంత్రినని చెప్పుకొనే కోమటిరెడ్డి, ఇప్పుడు తన శాఖలో ఏం జరుగుతుందో తనకు సంబంధం లేదనడం విడ్డూరం. టికెట్ల రేట్ల పెంపు సీఎం నిర్ణయమేనని ఆయన చెప్పకనే చెబుతున్నారు. అంటే, సినిమా శాఖకు మంత్రి ఉన్నట్టా లేనట్టా?" అని హరీశ్ రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై హరీశ్ రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. "రేవంత్ రెడ్డి గారు, మీరు నడుపుతోంది సర్కారా లేక సర్కస్ కంపెనీనా?" అని నిలదీశారు. అసెంబ్లీ సాక్షిగా తాను సీఎంగా ఉన్నంతకాలం టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు ఉండవని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు రాత్రికి రాత్రే జీవోలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే మూడు సినిమాలకు అడ్డగోలుగా రేట్లు పెంచుతూ జీవోలు ఇచ్చారని, మరో సినిమాకు కూడా సిద్ధమవుతున్నారని ఆరోపించారు. సభను, ప్రజలను ఇంత నిస్సిగ్గుగా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వ తీరు మారకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం సినీ పరిశ్రమపై రాజకీయ కక్ష సాధిస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. "పాలకుడు పాలసీతో ఉండాలి కానీ, పగతో ఉండకూడదు. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అన్నందుకు ఒక హీరో సినిమాపై కక్షగడతారు. మీ పేరు మరిచినందుకు మరో హీరోను జైలుకు పంపుతారు. ఇప్పుడు మీకు నచ్చిన వారికి రూ. 600 టికెట్ రేటుకు అనుమతి ఇస్తారా?" అని ప్రశ్నించారు. "గత పదేళ్లు కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సినిమా పరిశ్రమను కంటికి రెప్పలా కాపాడుకున్నాం. ఎక్కడా వివక్ష చూపలేదు. అందుకే ఇవాళ తెలుగు సినిమా ఆస్కార్ స్థాయికి ఎదిగింది. ప్రపంచం గర్వించేలా మన సినిమాలు తయారవుతున్నాయి. 50, 60 ఏళ్లుగా ఎంతోమంది కష్టపడి నిర్మించుకున్న ఈ పరిశ్రమ వాతావరణాన్ని.. మీ అహంకారంతో, మీ పిచ్చి చేష్టలతో, మీ పగ ప్రతీకారాలతో, మీ చిల్లర రాజకీయాలతో నాశనం చేస్తున్నారు. ప్రభుత్వమంటే అందరినీ సమానంగా చూడాలి. ఒకరికి చుట్టం .. మరొకరికి శత్రుత్వం ఉండకూడదు. సినిమా వాళ్లను కూడా మీ రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుచేటు. ఇది ప్రజా పాలన కాదు.. ఇది మీ పాపిష్టి పాలన కు పరాకాష్ఠ. మొన్న ఎన్నికల్లో ఓడిపోయి.. నేడు రాజ్యాంగేతర శక్తిగా ఎదిగి సినిమా టికెట్ల రేట్లను శాసిస్తున్న ఆ కనిపించని శక్తి ఎవరో? ఒక్కో సినిమాకు కమీషన్ల రూపంలో ఎన్ని కోట్లు వసూలు చేస్తున్నారో?.. ఆ వివరాలన్నీ త్వరలోనే బయటపెడతాం" అని అన్నారు. సినిమా టికెట్ల రేట్ల కమీషన్ల దందాపై గవర్నర్ తక్షణమే దృష్టి సారించి, సమగ్ర విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్ రావు స్పష్టం చేశారు.



## జమ్మూ కశ్మీర్‌లో పాకిస్థాన్ డ్రోన్లపై భారత సైన్యం కాల్పులు

జమ్మూ కశ్మీర్‌లోని నౌషెరా సెక్టార్లో ఆదివారం సాయంత్రం పాకిస్థాన్ వైపు నుంచి వచ్చిన డ్రోన్‌లపై భారత సైన్యం కాల్పులు జరిపింది. లైన్ ఆఫ్ కంట్రోల్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సైనిక వర్గాల సమాచారం ప్రకారం.. పలు డ్రోన్లు గగనతలంలో కనిపించాయి. డ్రోన్లు ఆయుధాలు లేదా మత్తు పదార్థాలు వదిలి ఉండవచ్చన్న అనుమానంతో సైన్యం ఆ ప్రాంతంలో విస్తృతంగా శోధిస్తోంది. నిన్న కూడా పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (గ్రాశీఖ) వైపు నుంచి వచ్చిన ఒక డ్రోన్, సాంబా సెక్టార్లో ఆయుధాల సరుకును వదిలింది. డ్రోన్లను అడ్డుకోవడానికి సైన్యం మెషిన్ గన్స్‌ను వినియోగించింది. డ్రోన్ల ద్వారా సరిహద్దు ప్రాంతాల్లో అక్రమంగా ఆయుధాలు, మత్తు పదార్థాలు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా పరిస్థితులు మరింత కఠినతరమయ్యాయి. సైన్యం అప్రమత్తంగా ఉండి ప్రతి కదలికను గమనిస్తోంది. ఈ ఘటనపై మరిన్ని వివరాలు వెలువడే అవకాశం ఉంది.

## అభివృద్ధే లక్ష్యం: భట్టి విక్రమార్క

ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. సంస్థను బలహీనపరిచే చర్యలకు తావివ్వబోమని, సింగరేణి కార్మికుల సంక్షమం, సంస్థ భవిష్యత్ భద్రతే లక్ష్యంగా త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి సహకారం అందిస్తామని, ప్రజావసరాల కోసం నిరంతరం పనిచేసే నాయకుడు రాజ్ ఠాకూర్ అని ప్రశంసించారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేపట్టిన యాత్రలో తనతో పాటు నడిచిన రాజ్ ఠాకూర్‌కు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చర్యలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం సమ్మక్క--సారలమ్మ మహాజాతర ఏర్పాట్లను భట్టి విక్రమార్క మంత్రులతో కలిసి పరిశీలించారు. మేడారం జాతరను ప్రపంచ స్థాయిలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం మేడారానికి చేరుకుని ఆర్టీసీ పాయింట్, జంపన్న వాగు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన ఆయన, హరిత హోటల్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రుల పర్యవేక్షణలో రెండు మూడు రోజుల్లో మిగిలిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ధనసరి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా ఎస్ఎల్‌బీసీ సొరంగపనుల పునఃప్రారంభం

కలిగినదని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తేనే పనులు ప్రారంభించగలమని నిర్మాణ సంస్థ జేపీ అసోసియేట్స్ ప్రతినిధి స్పష్టం చేయడంతో, వారం రోజుల్లోగా కొంతమేర బిల్లుల చెల్లింపులు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వెంటనే ఎస్క్రో ఖాతా తెరవాలని నిర్మాణ సంస్థను ఆదేశించారు. రెండేళ్లలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తిచేసి, గ్రావిటీ ద్వారా రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు పూర్తి కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డీబీఎం విధానంలో సొరంగ పనులను వేగవంతం చేస్తే లక్ష్యాన్ని సాధించవచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు. రైతులకు నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని పేర్కొంటూ, ఎస్ఎల్‌బీసీ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.


## మేడారం మన గుండెచప్పుడు

చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుదీర్‌రాంనాథ్ కేకన్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు మేడారంలో ముందుగానే జాతర సందడి నెలకొంది. ఆదివారం ఒక్కరోజే వివిధ ప్రాంతాల నుంచి సుమారు ఐదు లక్షల మంది భక్తులు వన దేవతలను దర్శించి ముందస్తు మొక్కులు చెల్లించారు. ఈ నెల 28 నుంచి 31 వరకు జరగనున్న మహా జాతర వాతావరణం ఇప్పుడే కనిపిస్తోందని అధికారులు తెలిపారు. భక్తులు కళ్యాణ కట్టల వద్ద తలనీలాలు సమర్పించుకుని జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. శివసత్తుల పూనకాలు, డోలీ వాయిద్యాల నాదాల మధ్య భక్తిశ్రద్ధలతో ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా గద్దెల వద్దకు చేరుకుని తల్లులకు పసుపు, కుంకుమ, చీర సారె, బెల్లం, కొబ్బరికాయలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీగా భక్తుల రాకతో గద్దెల పరిసరాలు, దేవస్థాన ప్రాంగణం గంటల తరబడి రద్దీగా మారింది. పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రాంతాలకు మళ్లించి ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఊరట్టం క్రాస్ నుంచే వాహనాలను పార్కింగ్‌కు తరలించడంతో జంపన్న వాగు నుంచి భక్తులు ఆటోలలో, కాలినడకన దేవస్థానానికి చేరుకున్నారు.

## సంక్రాంతి రద్దీ: చర్లపల్లి-అనకాపల్లి మధ్య మరో 3 ప్రత్యేక రైళ్లు

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్‌లోని చర్లపల్లి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి మధ్య మూడు కొత్త ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ఆదివారం వెల్లడించింది. రైల్వే శాఖ తెలిపిన వివరాల ప్రకారం... రైలు నంబర్ 07479 అనకాపల్లి-చర్లపల్లి ప్రత్యేక రైలు జనవరి 18న రాత్రి 10:30 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:30 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 07477 చర్లపల్లి-అనకాపల్లి సర్వీసు జనవరి 19న అర్ధరాత్రి 12:40 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి అదే రోజు రాత్రి 9 గంటలకు అనకాపల్లికి చేరుకుంటుంది. ఇక మూడో రైలు (07478) జనవరి 19న రాత్రి 10:30 గంటలకు అనకాపల్లి నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:30కి చర్లపల్లికి వస్తుంది. ఇప్పటికే సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య 4, హైదరాబాద్-విజయవాడ మధ్య 10 ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ ప్రకటించింది. మొత్తం మీద విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, నరసాపురం వంటి ఏపీలోని కీలక ప్రాంతాలకు 170కి పైగా ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. మరో 130 ప్రత్యేక రైళ్లు ఆంధ్రప్రదేశ్ మీదుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణిస్తాయి. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో సికింద్రాబాద్, చర్లపల్లి, లింగంపల్లి స్టేషన్లలో రైల్వే శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. సికింద్రాబాద్‌లో రోజుకు సగటున 2.20 లక్షల మంది ప్రయాణికులు వస్తారని అంచనా. దీంతో అదనపు టీటీఈలు, ఆర్పీఎఫ్ సిబ్బందిని మోహరించారు. 24 గంటల పాటు పనిచేసే సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేశారు.





# పీర్జాదిగూడలో అంబరాన్ని తాకిన సంక్రాంతి ముగ్గుల పోటీలు!

**ముగ్గులను సందర్శించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.**

**విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**

మేడిపల్లి: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని +ఎవీజ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడలో బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. రంగురంగుల ముగ్గులతో ప్రాంతం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ ముగ్గుల పోటీలను మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సందర్శించి పాల్గొన్న మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సంక్రాంతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లోని కళాత్మకతను ప్రోత్సహించడంతో పాటు, ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలతో రూపొందించిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు.

**మొదటి బహుమతి 10,000 నగదు – ఆనంత లక్ష్మీ, ప్రసన్న**
**– రెండవ బహుమతి 6,000 నగదు – సంధ్య, సరిత**
**– మూడవ బహుమతి 3,000 నగదు – జి. లక్ష్మీ, నిహారిక**

ఈ బహుమతులను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి చేతులమీదుగా విజేతలు అందుకున్నారు. అలాగే 10 మందికి 1,000/- కన్సలేషన్ బహుమతులు, మరో 20 మందికి ×ుజ సంస్థ ద్వారా ప్రత్యేక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇలాంటి అవకాశం కల్పించిన నాయకులకు, నిర్వాహకులకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాదవి, రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, అలాగే శ్యామల సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, శ్యామల శ్రీనివాస్, ఆంజనేయులు, బాలరాజు, జగన్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, మునుకుంట్ల కిరణ్ గౌడ్,పాశం నరేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సతీష్ గౌడ్, అశోక్, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, బుల్లెట్ శంకర్, ఉపేందర్, వరికల శ్రీనివాస్, కిరణ్ నాయక్, జిలాని పాషా, పింగళి జోగిరెడ్డి, అమర్ పటేల్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## అంధుల అక్షర ప్రదాత డాక్టర్ లూయిస్ బ్రెయిల్ గారి 217వ జయంతి

ఎల్బీనగర్ జనవరి 11 (వాయిస్ టుడే ): ఎల్. బి నగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డబుల్ బెడ్ రూమ్ దీపు బ్లైండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి వారికి చక్కటి రుచికరమైన బిర్యానిని ఏర్పాటు చేసిన టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి జక్కిడి సత్య తేజ రెడ్డిలు మాట్లాడుతూ కంటి చూపులేని సోదర సోదరీమణులు అందరూ డా. లూయిస్ బ్రెయిల్ అందించిన లిపితో జ్ఞానం, విద్య తో సమాజంలో స్వయంకృషితో శక్తిని నిరూపించుకుంటున్నందుకు చాలా సంతోషం అని కొనియాడారు. డాక్టర్ లూస్ బ్రెయిల్ కంటి చూపు లేని వారికి అక్షరాల వెలుగునిచ్చి ఆత్మవిశ్వాసం, సమానత్వం స్వతంత్ర ను అందించారని అన్నారు. దృష్టిలోపం ఉన్న వ్యక్తికి విద్యా, ఉపాధి,సాంకేతికత సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దీపు బ్లైండ్ అసోసియేషన్, కాంగ్రెస్ కార్యకర్తలు శ్యామల్ రెడ్డి,రాజ శేఖర్ రెడ్డి, బాలరాజు, గంట శ్రవణ్,, జానీ,జకీర్ పాల్గొన్నారు.



## దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆవిష్కరించిన మేడిపల్లి సిఐ ఆర్.గోవింద్ రెడ్డి**



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 11 : మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండల పోలీస్ స్టేషన్ లో ఆదివారం రోజు సీఐ ఆర్.గోవింద్ రెడ్డి,చేతుల మీదుగా మేడిపల్లి మండలం వాయిస్ టుడే రిపోర్టర్ సొల్లేటి రఘు కలసి వాయిస్ టుడే న్యూస్ దినపత్రిక నూతన 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ ఆర్.గోవింద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని బడుగు, బలహీన వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా సంస్థలకు ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని వాయిస్ టుడే సంస్థ ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కొండపర్తి నాగభూషణ చారి, రాజాపేట నవీన్ చారి, జీఎం.కిషోర్, మేడోజు రామ బ్రహ్మం, పైళ్ళ బుచ్చిరెడ్డి పాల్గొని నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బోడుప్పల్ సత్తిరెడ్డి కాలనీలో ముగ్గుల పోటీ

**అధ్యక్షులు ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీ**

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్ జనవరి 11 : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్ సత్తిరెడ్డి కాలనీలో ముగ్గుల పోటీ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. రంగవల్లులతో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని సంస్కృతి, సాంప్రదాయాలకు నేలవైన సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను మహిళలు తమ రంగవల్లికలతో తీర్చిదిద్దారు. పోటీలో పాల్గొన్న మహిళల్లో మొదటి బహుమతి శిరీష, రెండవ బహుమతి దొంతు రాణి, మూడవ బహుమతి మౌనిక గెలిపొందారు. గెలుపొందిన మహిళలకి అధ్యక్షుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్యంరెడ్డి ,జనరల్ సెక్రెటరీ రాంబాబు ,సభ్యులు రవీందర్, రాఘవ, వెంకటేశం, శ్రీకాంత్, తిరుపతి, మాధవ్, నాగరాజు, తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.





## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలునిర్వహణ




బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 11 : ఆదివారం రోజు బోడుప్పల్ సర్కిల్, చెంగిచెర్ల లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, తో పాటు, బోడుప్పల్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ్ రెడ్డి, 1వ డివిజన్ బి.ఆర్. ఎస్ ఇంచార్జ్ బింగి శ్రీకాంత్ యాదవ్, మీసాల కృష్ణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవిగౌడ్, అధ్యక్షులు అంజి యాదవ్, మాజీ కార్పొరేటర్,పార్టీ నాయకులు, పాల్గొని విజేతలుగా నిలిచిన మహిళ మనులకు నగదు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## నూతన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాపోలు రాములు ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్**

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 11: ఆదివారం బోడుప్పల్ సర్కిల్ లో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు రాములు ఆహ్వానం మేరకు నూతన సంవత్సరం క్యాలెండర్ –2026 ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు చీరాల నర్సింహా, దానగళ్ల యాదగిరి తదితరులు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్నారు.



# ఘనంగా ఆర్.వి ఫౌండేషన్ సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న వజ్రేష్ యాదవ్, తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు.**

**విజేతలకు జ్ఞాపికలతో, నగదు పురస్కారం అందించిన తుంగతుర్తి రవి.**



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 11 : గ్రేటర్ హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్లలో ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, బుక్క సుమన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, బండి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని, సంక్రాంతి పర్వదినాన్ని ప్రతిబింబించే విధంగా, కాంగ్రెస్ పార్టీ యొక్క సంక్షేమ పథకాలను వివరిస్తూ మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగ 2 రోజులు ముందుగానే వచ్చిందా! అనే అంతలా గొబ్బెమ్మలతో నిండిన రంగవల్లులు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు, మన సంస్కృతిని కాపాడుతూ, సమాజంలో ఐక్యతను, మహిళల సృజనాత్మకతకు ముగ్గుల పోటీలు వేదికగా నిలుస్తాయని, ఆర్ వి ఫౌండేషన్ ద్వారా తుంగతుర్తి రవి చలివేంద్రాల ఏర్పాటు, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాల వంటి సేవా కార్యక్రమాలతో పాటు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో సుమారు 300 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఆకర్షణీయంగా, సృజనాత్మకంగా ముగ్గులు వేసిన వారికి యామిని ప్రథమ బహుమతి రూ, 12000/ విష్ణుపురి కాలనీ,మౌనిక ద్వితీయ బహుమతి రూ, 6000/, సబిత తృతీయ బహుమతి రూ,3000/, జ్ఞాపికలతో పాటు నగదు బహుమతిని కూడా అందించారు. అదేవిధంగా పోటీలలో పాల్గొన్న మహిళలు అందరిని సన్మానించి జ్ఞాపికలను మరియు మలబార్ గోల్డ్ ఒడైమండ్స్ వారు కూడా ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యక్రమం విజయవంతం కావడంలో కృషిచేసిన పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జంగాచారి,సురేందర్ రెడ్డి,బండి శ్రీరాములు, రమేష్, నగేష్, చంద్రిక పవన్ గౌడ్, మజర్,కాటపాక కుమార్, సునీల్, సవిత, రవళి, సాయి,ఉమేష్, వెంకటేశ్ గౌడ్,శరత్ గౌడ్, మహిళా నాయకులు అరుణ,అంజమ్మ మరియు వివిధ కాలనీల అధ్యక్షులు, కాలనీల ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.



## దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్షుడిగా దయ్యాల మహేష్ ఎన్నిక

### శాలువాతో సత్కరించి అభినందించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్.

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 11 : ఆదివారం రోజున బోడుప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్ష ఎలక్షన్లు 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జెన్న రాజు, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అధ్యక్షులుగా ముగ్గురు పోటీ పడగా దయ్యాల మహేష్ ను దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 కాలనీవాసులందరూ దయ్యాల మహేష్ ను, ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దయ్యాల మహేష్, మాట్లాడుతూ, నన్ను నమ్మి కాలనీవాసులు ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.నన్ను గెలిపించిన ప్రజలకు ప్రాతినిధ్యం కాలనివాసుతో అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే సమస్యలను అధికారులకు, పెద్దల దగ్గరికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,ని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అజయ్ యాదవ్, మాట్లాడుతూ, ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే అధికారులతో సంప్రదించి మీ సమస్యలను పరిష్కారం అయ్యే దిశగా పనిచేస్తానని, కాలనీ వాసులు అందరూ కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు మాజీ అధ్యక్షులు దుంపెల్లి భగవంతులు, ధర్మయ్య, తొంట నరసమ్మ, మాల్ద కృష్ణ , బండ బీరయ్య, జోగు మల్లయ్య ,సిద్ధి లింగం, బొమ్మరి మధు, బండ సైదులు, జోగు సుధాకర్, స్థానిక శశి కూమార్ ,నకిర్త సోమయ్య, దేవరాజు, అంజయ్య, నత్తి నరసింహ, శ్రీశైలం , బడికే రవి, జోగు భాస్కర్ , మహంకాళి, వాసుర్ యాదగిరి, యాకన్న , బీరప్ప, తుప్పత్రి ఐలయ్య , చిత్రకుమార్, కాలనీవాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవేందర్ నగర్ కాలనీ ఎన్నిక చెల్లదు

### కాలనీ ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్.



బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 11: ఒక వర్గం తన ఇష్టానుసారం కాలనీ ప్రధాన కార్యదర్శికి ఎలాంటి సమాచారం లేకుండా కాలనీ ఎన్నికలకు వెళ్ళడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఈ ఎన్నిక చెల్లదని దేవేందర్ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్ స్పష్టం చేశారు.బోడుప్పల్ సర్కిల్ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా జరిగిన ఈ ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, సరైన నోటీసులు ఇవ్వకపోవడం వంటి లోపాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలు ప్రజల ప్రజ్ఞాపరమైన ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా మారుతాయని, అందుకే ఈ ఎన్నికలు చట్టబద్ధం కాదని ఆయన నొక్కి చెప్పారు.

## మారుతి నగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 11 : మారుతి నగర్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, సొంత ఖర్చులతో ముగ్గుల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ జక్కా వెంకటరెడ్డి, అలాగే మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, కాలనీ గౌరవాధ్యక్షులు కాశిరెడ్డి నారాయణరెడ్డి, చిప్ప సంపత్, అధ్యక్షులు గూడూరు పాండురంగ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ముత్తినేని రాజు, ట్రెజరర్ వంగాల సతీష్, వైస్ ప్రెసిడెంట్ సృజన, డి. సంజీవరెడ్డి, అభిలాష్ రెడ్డి, నాగేశ్వరరావు, ఏవి వెంకటేశ్వరరావు, చంద్రమౌళి, సముద్రాల వెంకటేశం, సత్యనారాయణ, సతీష్ రెడ్డి, కాలనీ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ముఖ్య అతిథి మాజీ మేయర్ వెంకటరెడ్డి దొంతరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ, ముగ్గులు మన తెలుగు సంప్రదాయానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకలు. ఇలాంటి పోటీలు మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీయడమే కాకుండా, కుల మతాలకు అతీతంగా నిర్వహించడం ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా ఏర్పాటు చేసిన నిర్వాహకులకు నా హృదయపూర్వక అభినందనలు అని అన్నారు.



## ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి శబరిమల మహాప్రసాదం అందజేసిన అయ్యప్ప భక్తుడు పల్లె నర్సింగరావు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– అయ్యప్ప స్వామి మండల దీక్ష పూజలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేసుకుని శబరిమల యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకొని శబరి గిరీషుని దర్శనం అనంతరం తెచ్చిన పవిత్రమైన మహాప్రసాదాన్ని పల్లె నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.

## నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను తీరుస్తూ ఉచిత వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం బి కే ఆర్




కుత్బుల్లాపూర్ జనవరి 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 294 డివిజన్ గండి మైసమ్మ డబల్ బెడ్ రూమ్ సముదాయంలో బికేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 23వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలు తీరుస్తూ కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే నా ఏకైక లక్ష్యం బస్తీలలో ఈ ఉచిత వైద్య సేవలు మరింత వేగవంతం చేస్తూ మీలో ఒకడినై మీ సమస్యలు తీరుస్తూ ఉచిత వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కావలి గణేష్ నరేష్ నాగేష్ నాగరాజు యాదవ్ వెంకటరమణ నాగరాజ్ యాదవ్ మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ జనవరి 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డి. పోచంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అనబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి పండుగ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. గత 12 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు బహుమతులు అందజేసి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ఈ కార్యక్రమం లో మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరకల సుధా,దుండిగల్ మున్సిపాలి అధ్యక్షులు కృష్ణ రెడ్డి,జిల్లా ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్‌తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు 2026 ప్రధానం

నాచారం (వాయిస్ టుడే):స్వామి వివేకానంద సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచ వేదికపై ఎలుగెత్తి చాటారని భారతీయ జనతా పార్టీ మరియు మాజీ శాసన మండలి సభ్యులు చీ. రామచంద్రరావు అన్నారు. శనివారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తార్నాకలోని ఆయన నివాసంలో స్వామి వివేకానంద 164వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని గడపాలని దేశ సమగ్రత, ఐక్యదాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ అవినీతికి, అరాచకాలకు, అక్రమాలకు, సాంఘిక దురాచారాలకు యువత వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. జాతీయ పర్యావరణవేత్త ప్రముఖ విద్యావేత్త డాక్టర్ లయన్. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ యువత రేపటి భారతదేశానికి బలమైన పునాదులని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గత 45 సంవత్సరాలుగా విద్యార్థి, యువజన విభాగాల్లో నిరంతరం సేవలందిస్తూ, ప్రముఖ హైకోర్టు న్యాయవాదిగా ఎన్నో వేల మందికి చట్టం, న్యాయం పట్ల అవగాహన శిబిరాలు నిర్వహించి జాగృతి చేసినందుకు, భారతీయ జనతా పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి శాసనమండి సభ్యులుగా గెలిచి నేడు రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా ఎనలేని సేవలందిస్తున్న శ్రీ ఎన్. రామచంద్రరావుకు ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం నుండి నుండి ఒక్కరికి ఇచ్చే స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు 20 26 ను మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ తో పాటు కార్యదర్శి ప్రొఫెసర్ మహమ్మద్ ఆక్తేర్ అలీ, ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవితేజ చౌహన్, విద్యావేత్తలు, టిఐఎఫ్ కోఆర్డినేటర్ జి వేణుగోపాల్ తదితరులు రామచంద్రరావుకు పూలమాల, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేసి అభినందించారు.



## ఎలిప్ ఇండస్ట్రీస్ కి వెళ్లే రహదారిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జనవరి 11( వాయిస్ టుడే) : ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ రహదారి సుమారు 20 సంవత్సరాల నుండి ఉందని ఈ రహదారి ద్వారా కైసర్ నగర్, దేవేందర్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్, మహదేవపురం, గాజులరామారం, బాలయ్య నగర్ ల నుండి అనేకమంది సుమారు 3000 మంది వరకు డ్యూటీలకు వెళ్తారని, కైసర్ నగర్ కు ఆనుకుని హెచ్ ఏ ఎల్ వెంచర్ ఉందని ఇందులో ఎలిప్ ఇండస్ట్రీకి వెళ్లే రహదారి లో గతంలో ఒక కిడ్నాప్ జరిగిందని అందుచేత పోలీస్ అధికారులు ఈ రహదారిని మూసివేయడం జరిగిందని ఈ మార్గం ద్వార డ్యూటీలకు వెళ్లే చుట్టుపక్కల కాలనీ వారందరూ ఈ సమస్యను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని అందుచేత ఈ రహదారిని పరిశీలించడానికి రావడం జరిగిందని తెలియజేశారు. వెంటనే పోలీసు అధికారులతో కూడా మాట్లాడటం జరిగింది. ఈ విషయాన్ని ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి మరియు సిపి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఈ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అధికారులు ఇలా చేయడం వలన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా ఉన్న బస్తి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 219 వడ్డెర ఓబన్న జయంతి సంబరాలు



జూబ్లీహిల్స్ 11 జనవరి (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎస్సార్ హిల్స్ లో ఉన్న వడ్డెర ఓబన్న విగ్రహం పై పూలమాలలు వేసి నివాళు లర్పించిన వడ్డెర సంగం నాయకులు..వారు మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను 11న రాష్ట్రస్థాయిలోనూ మరియు అన్ని జిల్లా కేంద్రాల్లోనూ అధికారికంగా నిర్వహించనున్నట్టు ఎం బీ సీ చెర్మన్ జెరిపటి జైపాల్ అన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంబీసీ చైర్మన్ జెరిపాటి జైపాల్.. నరసింహ.చెర్మన్... ప్రెసిడెంట్ వేముల యాదయ్య.. వైస్ ప్రెసిడెంట్ గొలుసుల ఎల్లయ్య.. వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల వెంకటేష్..ఆలకుంట పండు జెనరల్ సెక్రటరీ.. ఎం సురేష్ జెనరల్ సెక్రటరీ.. శివ కుమార్.. వడ్డెర ప్రెసిడెంట్..బండారి కుమార్ హైదరాబాద్ ప్రెసీడెంట్.. వైస్ ప్రెసిడెంట్ గుంజ యాదయ్య.. జి రేణుక స్టేట్ జెనరల్ సెక్రటరీ.. పి శ్రీధర్ నేషనల్ వడ్డెర ప్రెసిడెంట్..ఆలకుంట పండు జెనరల్ సెక్రటరీ.. ఎం సురేష్ జెనరల్ సెక్రటరీ.. కాంగ్రెస్ సీనియర్ లీడర్ భవాని శంకర్. ఇతరులు పాల్గున్నారు.




## వీర శైవ లింగాయత్ సమాజం జగద్గిరిగుట్ట డివిజన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్ జగన్

కుత్బుల్లాపూర్ జనవరి11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట డివిజన్ లో వీర శైవ లింగాయత్ సమాజం వారీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ 2026ను మాజీ ఎంపీ దీ.దీ. పాటిల్ కలిసి కార్పొరేటర్ జగన్ ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వీర శైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు కోనపురం మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి వీరేశం, సమాజం సభ్యులు శంకర్, వీర శెట్టి, మడప్ప, నాగేంద్రప్ప, బసవేశ్వర్, రాంశెట్టి, జగదీశ్వర్, మల్లికార్జున్, శివకుమార్, సీనియర్ నాయకులు జనగామ శ్రీధర్ గౌడ్, సునీల్ రెడ్డి, సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి పార్క్ & సీసీ రోడ్లు ప్రారంభోత్సవం

కుత్బుల్లాపూర్ జనవరి 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయ్. మహానగర్ లో రూ. 8.75 లక్షల వ్యయంతో జిహెచ్ఎంసి పార్క్ లో నూతనంగా శాంక్షన్ అయి నిర్మితమైన వాకింగ్ ట్రాక్ మరియు గ్రీనరీ డెవలప్మెంట్ పనులను ప్రారంభించి, పార్కును ప్రజలకు అంకితం చేసి తదుపరి

శ్రీ కృష్ణ నగర్ లో రూ. 25 లక్షల వ్యయంతో నూతనంగా శాంక్షన్ అయి నిర్మితమైన సీసీ రోడ్లను ప్రారంభించి, స్థానిక ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యాలు కల్పించి ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాంత అభివృద్ధి దిశగా సాగుతున్న మరో కీలక అడుగును ఎం.ఎల్.ఏ కేపీ వివేకానంద కలిసి ప్రారంభించిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి ఈ కార్యక్రమం లో కాలనీల అధ్యక్షులు నార్లకంటి కుమార్,హరిప్రసాద్,సార రవీందర్, బూర రవీందర్ నాయక్,దిన్నె వెంకట్ రామ్ రెడ్డి, కవిరాజ్, ఈశ్వర్ రావు, చంద్రశేఖర్, బిక్షపతి, సత్యనారాయణ, వినోద్, హనుమంతు, రాజశేఖర్,సందీప్,సంతోష్,రాజు,సత్యనారాయణ,నర్సింలు,సంపత్,వీరేశం,సుబ్రహ్మణ్యం,శివ, రాజిరెడ్డి,కురుమూర్తి,నరేందర్,విన్నీ,నవీన్ సాయి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,శ్రీను ముదిరాజ్,శ్రావణ్ గౌడ్,సందీప్ గౌడ్,నాగదీప్ గౌడ్,మానస్,వర్మ,శ్రావన్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జనవరి 11( వాయిస్ టుడే): కొమురవెల్లి మల్లికార్జున స్వామి (మల్లన్న) ఆలయ కమిటీ చైర్మన్ నార్సింహా రెడ్డి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపాతి రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్ పాల్గొన్నారు.

# ఉప్పల్ హెచ్ఎండిఏ భగాయత్‌లో.. అభివృద్ధి పనులు గాలికి... కమిటీల పేరుతో జోరుగా వసూళ్లు?

**త్వరలో పాత కమిటీ రద్దు చేసి..**

**నూతన కమిటీని ఎన్నుకుంటాం**

**ఉప్పల్ హెచ్ఎండిఏ భగాయత్ రైతు బిడ్డ..**

**నివాసితులు :- ఈగ సంతోష్**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ హెచ్ఎండిఏ భగాయత్ లేఔట్ లో అభివృద్ధి పనులు చేసేందుకు అసలైన రైతులు..రైతు కుటుంబాలు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం ఉప్పల్ లేఔట్ లోని భగాయత్ కమిటీ అసోసియేషన్ కు కేటాయించిన స్థలంలో రైతులు,నివాసితులు, అపార్ట్మెంట్ల నివాసితులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా రైతు బిడ్డ.. ఇంటి యజమాని.. ఈగ సంతోష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రైతులు గోనే అర్జున్ రెడ్డి, మేకల హనుమంత రెడ్డి, నయాబ్ వెంకటేష్, బొమ్మల సుధాకర్( నిదాన కవి ) లు మాట్లాడుతూ మా భూములు ప్రభుత్వానికి ఇచ్చాక.. డబ్బులు రాక ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఆనాడు ధర్నాలు చేసి.. ప్రభుత్వాలు నిలదీసి..మేము దక్కించుకున్న ప్లాట్లలో మేము ఉప్పల్ బాగాయత్తులో హెచ్ఎండి లేఔట్ లో ఇంటి నిర్మాణాలు చేపట్టుకుని ఉంటున్నామని, మాకు ఎలాంటి వసతులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. కొంతమంది అసోసియేషన్ కమిటీ పేరుతో ( ఎవరు ఎన్నుకోని కమిటీ..తనంతల తానే పేరు ప్రకటించుకొని అధ్యక్షునిగా చలామణి అవుతున్న కమిటీ) పేరుతో 8 ఏళ్లుగా చలాయిస్తూ ఎలాంటి అభివృద్ధి చేయకుండా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా హెచ్ఎండిఏ లేఔట్ లో డ్రైనేజీలు, తాగునీటి సమస్య, వీధిలైట్లు,రోడ్లు,నూతన కమిటీ ఏర్పాటు కోసం,ఇతర సమస్యలు పరిష్కరించిందు కే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సమస్యల్లో భాగంగా ఉప్పల్ భగాయత్తులో వైన్స్, గ్యాస్ గోదాం, ఓయూ హాస్టల్స్ లాంటివి ఉండడం, వీధిలైట్లు సక్రమంగా లేకపోవడం, పోలీసు పెట్రోలింగ్ సక్రమంగా లేకపోవడంతో రాత్రి సమయాల్లో ఈ ఉప్పల్ భగాయత్తు కాలనీలో అసాంఘిక కార్యక్రమాలకు ఇది నిలయంగా మారిందన్నారు. ఈ భగాయత్ లో రెసిడెన్షియల్ ఇల్లు ఉండడంతో...ప్రజలకు అసాంఘిక కార్యక్రమాలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఈగ సంతోష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, మా కాలనీ లోని గల సమస్యల పరిష్కారం కోసం తాము పాత కమిటీని రద్దుచేసి, నూతన కమిటీని ఎన్నుకుని అభివృద్ధి వైపు పయనిస్తామని పేర్కొన్నారు. మేమంతా రైతుల కోసం కష్టపడి ఆనాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలను నిలదీస్తూ సమస్యల పరిష్కారం కోసం మేము కృషి చేస్తుంటే.. ఉప్పల్ బాగయత్తులోని రైతులకు, నిర్వాసితులకు, తెలియకుండా..ఒక కమిటీ వేసుకుని 8 ఏళ్లుగా చలామణి అవుతూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్న ఈ కమిటీ అధ్యక్షుడు మేకల మధుసూదన్ రెడ్డిని తొలగించాలని,ఏకగ్రీవంగా రైతులంతా తీర్మానం చేసినట్టు, త్వరలో నూతన నూతన కమిటీని ప్రకటిస్తామని, అందుకు భగాయత్,హెచ్ఎండి లేఔట్ లో ఉన్న భూ యజమానులు వారి కుటుంబ సభ్యులు, ఇంటి నిర్మాణదారులు,ప్లాట్ల యజమానులు అందరూ కలిసి వచ్చి, ఉప్పల్ భగాయత్.. హెచ్ఎండిఏ లేఅవుట్ ను అభివృద్ధి వైపు తీసుకెళ్లాలని ఈగ సంతోష్ పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను అవలీలగా పరిష్కరించుకునేందుకు ప్లాట్ల యజమానులు సహకరించాలని, అదేవిధంగా పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీని త్వరలో ఎన్నుకుంటామని నిర్వాసితులు ఈగ సంతోష్ ఆయన కోరారు.

---



**జి రాంజీ పథకం పైన అవగాహన కార్యశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బిజెపి జాతీయ కార్యదర్శి.. ఓం ప్రకాష్ ధన్కర్ జి..కి.. బీజేపీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాదులో స్వాగతం పలుకుతున్న కిషోర్ మోర్చా రాష్ట్ర నాయకుల తో పాటు పాల్గొన్న సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.. మాజీ కౌన్సిలర్.. పడమటి జగన్మోహన్ రెడ్డి శాలువాతో సత్కరిస్తున్న దృశ్యం.**

- యాదాద్రి భువనగిరి జిల్లా... (వాయిస్ టుడే ప్రతినిధి )

---

## శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం జాతర మహోత్సవంలో పాల్గొన్న పటాన్చెరు శాసన సభ్యులు మహిపాల్ రెడ్డి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం జాతర మహోత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలో పాల్గొన్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, కమిటీ సభ్యులు, వెంకన్న, రాజు, నరసింహ రెడ్డి, బలరాం, నాగరాజు, శ్రీనివాస్, రుద్రారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రజలపై మల్లన్న స్వామి ఆశీస్సులు ఉండాలి

**నీలం మధు ముదిరాజ్..**

**రుద్రారం మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న నీలం..**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారంలో జరుగుతున్న మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించి ఆ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కూర్మ వెంకన్న, సుధీర్ రెడ్డి, ప్రభు, వంశీ కృష్ణ, ప్రశాంత్,గణేష్, చంటి, మహేష్, కార్తీక్, అశోక్, మహేష్, ప్రవీణ్, గ్రామ పెద్దలు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

---

# మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో అత్యధిక సీట్లు సాధించాలి

**:- యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ**

**డిసిసి జనరల్ సెక్రెటరీ ఎండి. మజహార్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... వాయిస్ టుడే ప్రతినిధి) :- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి డైనమిక్ రేవంత్ రెడ్డి హాయంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి వైపు పయనిస్తూ.. తెలంగాణ రాష్ట్రం పసిడి పంటలతో తులతూగాలని యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి మాజీ జనరల్ సెక్రెటరీ ఎండి. మజహార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సీట్లను సాధించడం సంతోషకరమన్నారు. అదే క్రమంలో రానున్న మున్సిపల్, జడ్పిటిసి, ఎంపీటీసీ, మున్సిపల్ కౌన్సిల్,నగర కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా అభివృద్ధి తమ ధ్యేయంగా..ప్రజా సంక్షేమమే తమ లక్ష్యంగా పెట్టుకుని,మహిళలకు పెద్దపీట వేసిందని,రాష్ట్రంలో మహిళందరికి ఉచిత బస్సు ప్రయాణం,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ డిసిసి జనరల్ సెక్రెటరీ ఎండి ఎండి. మజహార్ అన్నారు. రేషన్ కార్డు ప్రతి ే ప ద ే ప ా ర ి క ి అవసరమని,పదేండ్లలో బీఆర్ఎస్ పార్టీ ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాకనే, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అంచలవారిగా అందజేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకంలో మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులు,వృద్ధాప్య పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, రైతు బంధు పథకం లాంటివి అమలు చేసిందన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఆత్మ గౌరవం పెంచే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ పెద్దపీట వేస్తున్నామని, అలాగే మహిళలందరినీ కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని,ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ.. జరగనున్న మున్సిపల్ కౌన్సిల్, జడ్పిటిసి,ఎంపిటిసి,నగర కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి మరోసారి డంకా మోగించి.. నూటికి నూరు శాతం కాంగ్రెస్ అభ్యర్థులను విజయపథంలో నడిపించాలని.. బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలను నామరూపాలు లేకుండా చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ డిసిసి జనరల్ సెక్రెటరీ ఎండి. మజహార్ ఈ సందర్భంగా అన్నారు.

---



భువనగిరికి సంబంధించిన 67 కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీలో భాగంగా 30వ వార్డు పహాడినగర్ కు చెందిన చోబె సునీత కి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, మాజీ డిసిసి జనరల్ సెక్రెటరీ ఎండి.మజర్,మాజీ కౌన్సిలర్ లయక్ అహ్మద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రభుత్వానికి కట్టవలసిన మొత్తాన్ని కట్టకుండా, సాంకేతికత దుర్వినియోగం చేయడం చట్ట విరుద్ధం

**- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి):- భూముల రిజిస్ట్రేషన్ల విషయం లో ప్రభుత్వానికి కట్టవలసిన మొత్తాన్ని కట్టకుండా, సాంకేతికత దుర్వినియోగం చేయడం చట్ట విరుద్ధం తక్కువ మొత్తాన్ని జమ చేసిన విషయంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రభుత్వ ఖజానాకు చేయవలసిన మొత్తాన్ని తగ్గించి జమ చేసిన ఫైల్స్ అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి బాధ్యులను గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విచారణ అధికారులుగా ఆర్డీవో భువనగిరి మరియు చౌటుప్పల్ ఆర్డీవో లు నియమించడం జరిగింది. డబ్బు రికవరీ, క్రిమినల్ కేసులు, పీడీ యాక్ట్..ఇట్టి విషయంలో ఉపేక్షించేది లేదని తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. బాధ్యుల నుండి అట్టి డబ్బులను రికవరీ చేయడమే కాకుండా పిడి యాక్ట్ , క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.



## యాదగిరిగుట్టలో సీఎం రిలీఫ్ ఫండ్ & కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

యాదగిరిగుట్ట (వాయిస్ టుడే) : ఆలేరు నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. 11-01-2026 ఆదివారం ఉదయం యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ మరియు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ “అపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ తక్షణ సహాయంగా ఉపయోగపడుతోంది. అలాగే పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప భరోసాగా నిలుస్తోంది అని తెలిపారు, ముఖ్యమంత్రి తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తున్నాం అని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబం సంక్షేమమే మా లక్ష్యం. ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా, ప్రజల చేతుల్లోకి చేరాలన్నదే నా బాధ్యత” అని ఆయన స్పష్టం చేశారు.



## చిన్న మేడారం సమ్మక్క--సారాలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

(వాయిస్ టుడే) యాదగిగుట్ట : రాజపేట మండలం కుర్రారం చిన్న మేడారం గ్రామంలో నిర్వహించనున్న శ్రీ సమ్మక్క--సారాలమ్మ జాతరకు సంబంధించిన పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మక్క--సారాలమ్మ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహత్తర పండుగ అని పేర్కొన్నారు. జాతరను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ప్రభుత్వం తరఫున జాతర నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## అర్చక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సమావేశం

హైద్రాబాద్ (వాయిస్ టుడే):అర్చక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అర్చక సమాఖ్య తెలంగాణ రాష్ట్రఅధ్యక్షులు గట్టు శ్రీనివాసాచార్యుల సమక్షంలో అదేవిధంగా అర్చక జేఏసీ నాయకులు శ్రీమాన్ శ్రీ గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గాన్ని నియమించడం జరిగింది సలహాదారులుగా రామశర్మ గౌరవ అధ్యక్షులుగా గంగు సత్యం ఉపాధ్యక్షులుగా మంగళగిరి తిరుపతాచార్యులు ఎన్ సి హెచ్ రాఘవాచార్యులు కార్యదర్శిగా రాజేశ్వర శర్మ సంయుక్త కార్యదర్శిగా రిపుంజయశర్మ పొరంనంది నాగరాజు శర్మ లను నియమించి వారికి నియామక పత్రాలను అందించడం జరిగింది త్వరలోనే రాష్ట్రస్థాయి సమావేశాన్ని ఏర్పరిచి అన్ని జిల్లాలలో అధ్యక్ష ఉపాధ్యక్షులు నియమించి ఆలయ అర్చకుల సమస్యలను తెలుసుకొని వారి యొక్క సమస్యల పరిష్కారానికి సమన్వయంతో మేము అందరం కలిసి పని చేస్తామని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాను తెలంగాణ రాష్ట్రంలో ఉండే దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయాలలో అర్చక విధులు నిర్వహిస్తున్నటువంటి అర్చకులు అందరూ కూడా వారి యొక్క సమస్యలు ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకువస్తే మేము పైస్థాయి లో ఉండే మా గంగుఉపేంద్ర శర్మ సమక్షంలో మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేస్తున్నాను



## రుద్రారం మల్లికార్జున్ నగర్ కాలనీలో ఘనంగా వడ్డె ఒబన్న జయంతి వేడుకలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : వడ్డెర సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా వడ్డె ఒబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం సభ్యులు పల్ల సతీష్ కుమార్, ఉమా మహేష్,శివ కుమార్, వంశి, గణేష్, దుర్గయ్య, నర్సింలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వడ్డె ఒబన్న వడ్డెర సమాజానికి మార్గదర్శి, పోరాట యోధుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. సామాజిక న్యాయం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వడ్డెర సమాజం విద్య, ఐక్యత, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలంటే వడ్డె ఒబన్న ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం వడ్డెర కులస్తుల సమస్యలను గుర్తించి సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ జయంతి వేడుకలు వడ్డెర సమాజంలో ఐక్యతను మరింత బలపరిచాయని నాయకులు తెలిపారు.



## తేళ్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఆర్ ఎన్ సి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిఖరం

కూకట్ పల్లి : జనవరి 11వాయిస్ టుడే: వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ఎన్ క్లేవ్ లో ఆర్.ఎన్.సి హాస్పిటల్ డాక్టర్ రమేష్ సౌజన్యంతో తేళ్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వడ్డేపల్లి ఎన్ క్లేవ్ కార్యదర్శి డాక్టర్ సంతోష్ కుమార్, పీఎస్ఆర్కే భగవాన్, కిషోర్ కుమార్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా తేళ్ల హరికృష్ణ మాట్లాడుతూ.. రోజువారి జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనిని నివారించేందుకు తమ వంతు కృషిగా తెల్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్ మిత్ర మండలి గత ఆరు నెలలుగా హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ కాలనీ డివిజన్లో పలుచోట్ల బ్లడ్ డొనేషన్ క్యాంప్, హై టెస్టింగ్ క్యాంప్, హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది ఐదవ క్యాంప్ నిర్వహిస్తున్న వైద్య శిబిరమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్, జీఆర్‌బీఎస్, సీబీపీ, ఈసీజీ పరీక్షలతో పాటు డాక్టర్ కన్సల్టేషన్ మరియు ఉచిత మందులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మందికి పైగా కాలనీవాసులు పాల్గొని వైద్య సేవలను ఉపయోగించుకున్నారని తెలియజేశారు, కార్యక్రమంలో పాల్గొన్న హాస్పిటల్స్ సిబ్బందికి డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## మాణికేశ్వరి నగర్ సీనియర్ కార్యకర్తల సమవేశం

హైద్రాబాద్ (వాయిస్ టుడే ): వడ్డే ఓబన్న జయంతిని వివంతం చేయాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీలో ఆయన చరిత్ర పటానికి పువ్వులమలవేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస్.కె.కరసిం హా.ఇ.నరసింహ.బి.వెంకటేష్, జి వెంకటేష్ పీకుమార్. రేకుప్పల.రవి.లింగయ్య.ఎస్. అశోక్.వర్ధరాజ్ పాల్గొన్నారు.

# కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయకపోతే ఛలో బల్దియా

**అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాల్సిందే..**

**డివిజన్ల ఏర్పాటులో శాస్త్రీయత లోపించింది..**

**సంక్రాంతి తర్వాత కార్యాచరణ ప్రకటిస్తాం.**

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**




పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బల్దియా డివిజన్ల ఏర్పాటులో శాస్త్రీయత లోపించిందని.. ఒక లక్ష 20 వేల ఓటర్లు కలిగిన అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం ఇందుకు ఉదాహరణ అని.. ప్రజల ఆకాంక్షలు, అభిప్రాయలను బలపరుస్తూ వెంటనే మరో రెండు డివిజన్లు ఏర్పాటు చేయాలని.. లేనిపక్షంలో జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో కిష్టారెడ్డిపేట గ్రామంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆదివారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సందర్శించారు. వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిలో నూతన డివిజన్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిందని తెలిపారు. ఈ క్రమంలో పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్, అమీన్పూర్, బొల్లారం మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేయడంతో పాటు ఆరు డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో అభిప్రాయాలు, సర్వేలు నిర్వహించకుండా కేవలం గూగుల్ మ్యాప్స్ ఆధారంగా డివిజన్లను ఏర్పాటు చేయడం అన్యాయమని అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో 1,20,000 ఓటర్లతో పాటు మూడు లక్షల జనాభా ఉండగా కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పరిపాలన వికేంద్రీకరణ, అభివృద్ధి జరగాలంటే 25 వేల నుండి 30 వేల ఓటర్లకు ఒక డివిజన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇప్పటికే ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి, బల్దియా కమిషనర్ కు వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో మరో రెండు నూతన డివిజన్లు ఏర్పాటు చేయాలని.. లేనిపక్షంతో వేలాది మందితో కలిసి హైదరాబాద్ లోని బల్దియా ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం పునరాలించకపోతే సంక్రాంతి తర్వాత మరో మారు సమావేశమై కార్యాచరణ ప్రకటిద్దామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అఖిలపక్ష బృందం సభ్యులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రభుత్వం బస్తిలలో ప్రతి ఇంటికి వెళ్లి వైద్యం అందించాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్...**

**యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి...**

సికింద్రాబాద్, జనవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): బస్తీలలో సీజనాల్ వ్యాధులు ప్రభాళుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ, ప్రభుత్వం బస్తిలలో ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి వైద్యం చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం దోమల గూడా మైసమ్మ బండ బస్తీ లో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా డి వై ఎఫ్ ఐ హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ విచ్చేసి ప్రారంభం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తి దవాఖానలు ఉన్నా మందుల కొరత, అన్ని రకాల టెస్టు చేసుకొనే అవకాశం లేదన్నారు. వెంటనే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దశరథ్ మాట్లాడుతూ బస్తీలలో ఆరోగ్య సమస్యల పై అవగాహనా కార్యక్రమలు నిర్వహించలని కోరారు.అన్ని బస్తీలలో స్పెషల్ మెడికల్ క్యాంప్ లు ప్రభుత్వమే పెట్టాలని తెలిపారు. దోమలగూడ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డి వై ఎఫ్ ఐ చేస్తున్న సేవ కార్యక్రమన్ని అభినందించారు. యువత ఇలాంటి సమాజ సేవ చేయాలన్నారు. చెడు వ్యసనలకు అలవాటు కాకుండా ఇలాంటి మంచి కార్యక్రమలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ కార్యదర్శి వెంకటేష్, డి వై ఎఫ్ ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు హ్మాస్మి బాబు, కార్యదర్శి జావీద్, జిల్లా నాయకులు రాజయ్య, నరేష్, అనిల్, సంతోష్, బబ్లు, బస్తీ పెద్దలు కృష్ణ, నర్సిగ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతో.. రాష్ట్ర ప్రభుత్వ ప్రచారాలు

**పౌరసరఫరాల దుకాణం వద్ద బిజెపి నాయకుల నిరసన**



సికింద్రాబాద్, జనవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): బీజేపి కేంద్ర ప్రభుత్వ నిధులతో పలు సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటుందని బౌద్ధ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం బౌద్ధ నగర్ లోని పౌరసరఫరాల దుకాణం వద్ద చేయి సంచులతో నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముద్రించిన చేతి సంచిలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను ముద్రించకుండా అట్టి సంచులను ప్రజలకు సరఫరా చేయుటకు నిరసనగా దుకాణం ముందు చేతి సంచులతో నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోతో ముద్రించిన సంచులను సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు. ఒక మనిషికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఐదు కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఒక కిలో మొత్తంగా ఆరు కిలోలు బియ్యం సరఫరా చేయబడతాయని, సరఫరా చేయబడిన గానె సంచులపై ప్రధాని ఫోటో ను ముద్రించడం లేదన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల సమయంలో అనేక పథకాలలో ప్రచార సాధనాలలో తమ నిధులతో ఏర్పాటైనట్లుగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలుపుతుందన్నారు.

# ప్రజా సమస్యలపైన ఉద్యమించేది ఎర్రజెండానే...

**ఖమ్మంలో జరిగే శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి...**

**సిపిఐ రాష్ట్ర నాయకులు. డా. వలివుల్లాఖాద్రి, కమతం యాదగిరి...**

సికింద్రాబాద్, జనవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజా సమస్యలపై పోరాడేది, ఉద్యమించేది ఎర్ర జెండా మాత్రమేనని సిపిఐ రాష్ట్ర నాయకులు డా,వలివుల్లాఖాద్రి అన్నారు. ఈ మేరకు తార్నాక చౌరస్తాలో కాంపల్లి శ్రీనివాస్ అధ్యక్షత న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కౌన్సిల్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే శతాబ్ది ఉత్సవాల ప్రచార జాత ముగింపు సభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా డా,వలివుల్లా ఖాద్రి , కమతం యాదగిరి లు మాట్లాడుతూ 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్రలో అశేష త్యాగాలతో కోట్లాదిమంది శ్రమజీవుల హక్కులను కాపాడుతూ ఉద్యమాలను నిర్మించిందనీ, నాయకుల పోరాట స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు నిర్మాణం చేసి పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన రాజీలేని పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జనవరి 18న ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాల ముగింపు ర్యాలీ బహిరంగ సభను ప్రజలు పెద్ద ఎత్తున లక్షలాదిగా తరలివచ్చి




జయప్రదం చేయాలని కోరారు.

**కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి...**

శ్రమను నమ్ముకుని బ్రతుకుతున్న కార్మికుల హక్కులను భరించే విధంగా నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందనీ, తక్షణమే నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి గతంలో కార్మిక వర్గం సాధించుకున్న చట్టాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ స్టాలిన్ ,కొమురెల్లి బాబు, ఉమరాన్, గౌస్, నాగరాజు,లెనిన్, కళ్యాణ్, నరసయ్య, హుస్సేన్, లక్ష్మి, పద్మ, మనమ్మ, రాములమ్మ, హరీష్, సోహెల్, యాదమ్మ, లతీఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కై ఆ మరణ దీక్షకైనా సిద్ధం

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్, జనవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ను ఏర్పాటు చేసే వరకు పోరాటాన్ని ఆపేది లేదని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కూడా చేపడతామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో ఆదివారం బాలంరాయ్ లోని లీ ప్యాలెస్ లో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎంతో గణ చరిత్ర కలిగిన సికింద్రాబాద్ పేరును, అస్థిత్వాన్ని దెబ్బ తీయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈ నెల 17 వ తేదీన 10 వేల మందితో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఎంజి రోడ్ లోని గాంధీ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు, జెండాలతో శాంతి ర్యాలీ నిర్వహిస్తామని వెల్లడించారు. కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగుతామని చెప్పారు. ధర్నాలు, రాస్తారోకో, బంద్ లు, దీక్షలు నిర్వహిస్తామని వివరించారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ప్రకటించారు. చరిత్రకు ఆనవాలుగా ఉస్మానియా యూనివర్సిటీ, రాష్ట్రపతి విడిది చేసే అతిధి గృహం బొల్లారంలోనే ఉందని తెలిపారు. అదేవిధంగా దక్షిణ మధ్య రైల్వే కార్యాలయం, గాంధీ హాస్పిటల్, మోండా మార్కెట్, నిజాం కాలంలో నిర్మించిన 120 అడుగుల క్లాక్ టవర్, ఆర్మీ క్యాంప్ కూడా ఇక్కడే ఉందని చెప్పారు. ఇవన్నీ చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా ఆయన చెప్పారు. ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా, మా మనోభావాలను పట్టించుకోకుండా నీ ఇష్టమొచ్చినట్లు చేయడానికి నీ అయ్య జాగీరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా అస్థిత్వాన్ని దెబ్బతీస్తాం, చరిత్రను చేరిపేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులను కాలరాస్తారా అని ప్రశ్నించారు. ఎంతో ప్రశాంతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసి ఉండే ప్రాంతాన్ని నీ అబ్బ జాగీరు లా ముక్కలు చేస్తానంటే ప్రజలు నిన్ను ముక్కలు చేస్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ళ లో ఏం చేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. డీ లిమిటేషన్ లో డివిజన్ ల విభజన ఇష్టానుసారంగా చేశారని ధ్వజమెత్తారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా గూగుల్ మ్యాప్ ల ఆధారంగా ఇష్టారీతిన డివిజన్ లను ఏర్పాటు చేశారని అన్నారు. జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో డివిజన్ ల విభజన పై మేయర్, డిప్యూటీ మేయర్ లను ప్రశ్నిస్తే వారికి కూడా తెలవదని చెప్పడం సిగ్గుచేటు ఇంకొకటి ఉండదన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు ప్రకటన వచ్చే వరకు పార్టీలకు అతీతంగా నిర్వహించే ఈ పోరాటంలో కలిసొచ్చే అన్ని పార్టీలను కలుపుకుపోతామని చెప్పారు. పోరాటానికి మద్దతుగా వివిధ వ్యాపార, వాణిజ్య, కార్మిక సంఘాలు, జర్నలిస్టు, కుల సంఘాలు, సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ లు సమావేశంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, కార్పొరేటర్ లు హేమలత, మహేశ్వరి, సామల హేమ, ప్రసన్న, సునీత, శైలజ, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, నాయకులు టి ఎన్ శ్రీనివాస్, సభ్యులు పాండు యాదవ్, లోకనాథం, నళిని ప్రభాకర్, ముఠా జయసింహ, నర్సింహ ముదిరాజ్, వివిధ వ్యాపార, వాణిజ్య, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి అడ్లూరి లక్షణ్ కు వినతి పత్రం

సికింద్రాబాద్, జనవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల గూర్చి వివరిస్తూ, వికలాంగులకు కావలసిన అవసరాల గురించి తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ, వికలాంగుల శాఖల మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు ఆదివారం మంత్రి నివాసం వద్ద ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వికలాంగులకు రూ. 6000 పింఛన్ పెంపు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఇతర పొరుగు రాష్ట్రాల మాదిరిగా స్థానిక సంస్థల్లో అవకాశాలు కల్పించాలని, తీవ్ర వైకల్య వ్యక్తులకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కర్ణాటక రాష్ట్ర మాదిరిగా విద్యలో 10%, ప్రయివేటు కంపెనీలో 5% ఉద్యోగాలు, మహారాష్ట్ర రాష్ట్ర మాదిరిగా చట్టం సెక్షన్ 92, పై ప్రత్యేక జీవో ఆదేశాలు జారీ చేయాలన్నారు. సంక్షేమ శాఖ జిల్లాలో స్వతంత్ర అధికార్ల ఏడి ల ఏర్పాటు, ఏపీ సీఎం చంద్రబాబు లాగా ప్రత్యేక వరాలు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించాలని కోరారు. అన్ని శాఖల్లో 4% ఉద్యోగాల భర్తీ, ప్రమోషన్ లలో కూడా వర్తింపుచేయాలని వినతి పత్రం ద్వారా కోరినట్లు మీడియాకు తెలిపారు. మంత్రి ని కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ, కార్యదర్శి మెరుగు శివక్రిష్ణ, గౌరవ అధ్యక్షులు బండ జగన్, నాగరాజు, నరేష్, పాండు, రంజిత్, శివశంకర్, నిఖిత ఉన్నారు.



# ఘనంగా సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో వార్షిక 2026 యువ ఉత్సవం -- “యూవాఫ్లేరు కార్యక్రమం








సికింద్రాబాద్ జనవరి 10: (వాయిస్ టుడే ప్రతినిధి): సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్, బేగంపేట్ ప్రతిష్ఠాత్మక వార్షిక యువ ఉత్సవం యూవాఫ్లేర్ -- 2026 ను ఘనంగా నిర్వహించారు. “ఎక్స్‌ప్రెస్ టు ఎస్కేప అనే థీమ్‌తో జరిగిన ఈ వేడుకలో నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొని సృజనాత్మకత, వైవిధ్యం యువ ప్రతిభలను ప్రదర్శించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ అతిథులుగా సీనియర్ సినీ నటుడు హీరో అర్జున్ సర్జా, నటి ఐశ్వర్య అర్జున్, సంగీత దర్శకుడు, గాయకుడు అనూప్ రూబెన్స్, అలాగే రాబోయే చిత్రం “సీతా ప్రయాణం” చిత్రబృందం హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.ఉమా జోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షర్లీ, డీన్లు తో పాటు ఈవెంట్ సమన్వయకర్తలు యూవాఫ్లేర్ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం యూవాఫ్లేర్ గీతానికి విద్యార్థినుల అద్భుత ప్రదర్శనతో పాటు చీర్‌లీడింగ్ బృందం చేసిన ఉత్సాహభరిత నృత్యం ప్రేక్షకులను అలరించింది.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.ఉమా జోసెఫ్ మాట్లాడుతూ... “యూవాఫ్లేర్ మా విద్యార్థుల్లో విద్యతో పాటు సాంస్కృతిక వ్యక్తీకరణ, జట్టు భావం తో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించే వేదిక. అని రేపటి సమాజానికి మార్గదర్శకులుగా ఎదగగల యువతను తీర్చిదిద్దడమే దీని లక్ష్యం,” అని తెలిపారు. నటుడు అర్జున్ సర్జా యువత ఉత్సాహాన్ని ప్రశంసిస్తూ, సినిమా నిర్మాణంలో ఉండే కృషి తో పాటు నిబద్ధతను విద్యార్థినులకు వివరించారు. తన బృందానికి ఆతిథ్యం ఇచ్చిన ప్రిన్సిపాల్, యాజమాన్యం, సిబ్బంది కీ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. నటి ఐశ్వర్య అర్జున్ తన కళాశాల రోజుల జ్ఞాపకాలను పంచుకుంటూ, మహిళా జీవిత పోరాటాలను ప్రతిబింబించే తన రాబోయే తెలుగు చిత్రాన్ని వీక్షించమని విద్యార్థులను కోరారు. సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ తన ప్రత్యక్ష గానంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ప్రిన్సిపాల్ అధికారికంగా ఉత్సవాన్ని ప్రారంభించిన అనంతరం పలు సాంస్కృతిక, మేధో పోటీలు నిర్వహించారు. వాటిలో షామ్-ఎ-సంగీత్, తలాష్, షార్క్ ట్యాంక్, బిజ్ ఎం.యు.ఎన్, డిటెక్టివ్ షోడౌన్, గ్రూవ్ గాలా వంటి కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి.

“అడ్డంకులు, మూస ధారణలను అధిగమించడం” అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ చర్చలో ప్రజా విధాన నిపుణురాలు ఆర్చనా సురేష్, శాస్త్రీయ అధికారి డాక్టర్ తారు భట్టాచార్య, రచయిత్రి, దర్శకురాలు త్రిపర్ణ బెనర్జీ, మైక్రాన్ ఇండియా ప్రతినిధి వైశాలి సాగర్ పాల్గొని, ఆర్థిక వ్యవస్థ తో పాటు విధాన రూపకల్పనలో మహిళల పాత్ర ప్రాధాన్యతను వివరించారు. అలాగే వనవీర సినిమా బృందానికి చెందిన నటుడు అవినాష్ తిరువీధుల, నటుడు--కొరియోగ్రాఫర్ ఆటా సందీప్ వారి పరస్పర సంభాషణలు, నృత్య ప్రదర్శనలతో ఉత్సవానికి మరింత ఉత్సాహాన్ని నింపారు. వివిధ ఆహార స్టాళ్లు, సృజనాత్మక హస్తకళ ప్రదర్శనలు సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జంట నగరాల ఇరవై కళాశాలల నుండి 700కుపైగా విద్యార్థులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. చివరిగా, నటుడు వినయ్ వర్మ సమక్షంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు.



ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న సీఎం రిలీఫ్ ఫండ్ అడిక్మెట్, బోలక్పూర్ డివిజన్ ల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, నియోజకవర్గ డివిజన్ ప్రెసిడెంట్లు, శ్రీనివాస్ రెడ్డి, వై శ్రీనివాస్, రాకేష్ కుమార్, శ్రీధర్ రెడ్డి, శంకర్ ముదిరాజ్, మీడియా ఇన్చార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు రాజకీయంగా రాణించాలి

### ఎమ్మెల్సీ ఎల్.రమణ




హైదరాబాద్,జనవరి 11 : రాజకీయంగా వెనుకబడిన పద్మశాలీలందరు సమిష్టిగా ఉద్యమించి సత్తా చాటితేనే రాజకీయ పార్టీలు గుర్తిస్తాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి అధ్యక్షతన ఆదివారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్లో స్థానిక సంస్థల్లో నూతనంగా ఎన్నికైన పద్మశాలి సర్పంచ్, ఉప సర్పంచ్ల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్.రమణ, రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో సర్పంచ్లదే కీలక పాత్ర అని అన్నారు. దేశ ప్రథమ పౌరులు రాష్ట్రపతి ఎలాగో గ్రామానికి ప్రథమ పౌరులు సర్పంచ్ అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ స్థాయి నుంచే రాజకీయాల్లో రాణించాలని, అప్పుడే పద్మశాలీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నాయకుడిగా ఎదగాలంటే నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం తమవంతు కృషి చేయాలని సూచించారు. రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ అందివచ్చే అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా 70 మందికి పైగా పద్మశాలి సర్పంచ్, ఉప సర్పంచ్లను వారు సన్మానించారు. తెలంగాణలో 300 వందలకు పైగా పద్మశాలి సర్పంచ్లు, 5వేలకు పైగా వార్డు సభ్యులు ఎన్నికై ఉంటారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సైతం పద్మశాలీలు సత్తా చాటాలని అన్నారు.

## ముగిసిన శ్రీ మహా భాగవత్ కథ ప్రవచనాలు


### బేగంబజార్‌లో వెల్లువిరిసిన ఆధ్యాత్మిక శోభ



హైదరాబాద్, జనవరి 11: ప్రముఖ సంఘ సేవకులు, మోతిలాల్ తివాడి, విష్ణు గోపాల్ తివాడి ల నేతృత్వంలో బేగంబజార్ లోని శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీ మహా భాగవత్ కథ ప్రవచనాలు, అత్యంత భక్తి ఆధ్యాత్మిక వాతావరణం లో ఘనంగా ముగిసాయి. ఈ భాగవత్ కథ ప్రవచనాల కార్యక్రమానికి విశాఖపట్నం పీఠాధిపతి కేశవ్ మహారాజ్, వైజాగ్ పీఠాధిపతి పర్వత్ మహారాజ్, బృందావన్ నుంచి భక్తి భూషణ్ బుదయాల్ మహారాజ్, దామోదర్ మహారాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరై శ్రీకృష్ణ భగవాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు శ్రీ భగవద్గీత కథ ప్రవచనాలను,వినిపించారు. జై కృష్ణ జై జై కృష్ణ, హరే కృష్ణ హరే కృష్ణ, అంటూ నామస్మర నాలతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా ఆధ్యాత్మిక వాతావరణం వెల్లవిరిసింది. ఈ ముగింపు కథ కార్యక్రమానికి శ్రీ కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు, శ్రీధర్ గౌడ్, రాకేష్, సాయిలు ముఖ్య అతిథులుగా హాజరై భగవద్గీత ప్రవచనాలు బోధిస్తున్న పీఠాధిపతుల మహారాజులను శాల్వా పూలమాలతో ఘనంగా సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు, ఈ సందర్భంగా వంశీధర్ తిలక్ మాట్లాడుతూ ప్రముఖ సంఘ సేవకులు, మోతిలాల్ తివాడి, విష్ణు గోపాల్ తివాడీలు, ఇంతటి పెద్ద మహా భాగవత్ కథ ప్రవచనాల కార్యక్రమం నిర్వహించి భక్తుల్లో మరింత ఆధ్యాత్మిక భావన, కల్పించేందుకు చేస్తున్న కృషి, మరువలేనిదని ఆయన కొనియాడారు. అనంతరం వంశీధరావును నిర్వాహకులు మోతిలాల్, వాడి విష్ణు గోపాల్ తివారిలు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద కుటుంబానికి ఊరట

### సీఎం రేవంత్ రెడ్డి,ౖాజజ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కృతజ్ఞతలు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేదలు, బాధిత కుటుంబాలకు అందుతున్న సహాయం అభినందనీయమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ పేర్కొన్నారు. తన సూచన మేరకు మెహర్ ఉనిసా నిజాముద్దీన్ పేరుతో రూ.60,000లను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయడం వల్ల ఒక పేద కుటుంబానికి ఉపశమనం కలగడం ఎంతో సంతోషకరమని ఆయన తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి, సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం తెలంగాణ ప్రజలకు ఆశాజ్యోతిగా మారిందని అన్నారు. అలాగే పార్టీని బలోపేతం చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు అమలు కావాలని ఆకాంక్షిస్తూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదల కష్టాలను ఆదుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి, పార్టీ నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం 12 జనవరి 2026

## మట్టి ట్రాక్టర్ల పట్టివేత



బోయినపల్లి జనవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి) : బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్ పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తదుపరి చర్యల నిమిత్తం ఆ ట్రాక్టర్లను తహసీల్దార్ అప్పగించనున్నట్లు బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

## జగ్గారావు పల్లి లో ఘనంగా ముగ్గుల పోటీలు

**విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ మధు**



బోయినపల్లి జనవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయినపల్లి మండలం జగ్గారావు పల్లి లో సర్పంచ్ సుద్దాల మధు ఆధ్వర్యం లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులను తెలుగు సంస్కృతి ఉట్టి పడేలా ముగ్గులు వేశారు. దాదాపు 45 మంది మహిళలు పాల్గొని ముగ్గులను వేశారు. ఇందులో ప్రథమ,ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి నగతు బహుమతి అందజేయగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి చీరలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు .ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ విజేత బోయినపల్లి జట్టు

**జట్టును అభినందించిన సర్పంచ్ నల్లమోహన్**

బోయినపల్లి జనవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి) : నర్సింగాపూర్ గ్రామంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా విలేజ్ టు విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ లో జరిగిన ఫైనల్ లో బోయినపల్లి జట్టు ఘన విజయం సాధించింది .బోయినపల్లి జం నర్సింగాపూర్ ఫైనల్ మ్యాచ్ లో బోయినపల్లి జట్టు జయకేతనం ఎగరవేయడం జరిగింది. అట్టి ట్రోఫీ నీ మన బోయినపల్లి క్రికెట్ జట్టు మొన్న నూతనంగా ఏర్పడిన పంచాయతీ పాలకవర్గానికి అంకితం చేస్తూ అట్టి ట్రోఫీ నీ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయాలని మన గ్రామ సర్పంచ్ శ్రీ నల్ల మోహన్ బోయినపల్లి టీమ్ కెప్టెన్ చౌదరి శ్రీధర్ యాదవ్ మరియు టీమ్ సభ్యులు అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా జట్టు సభ్యులను సర్పంచ్ అభినందించారు.



## ప్రిన్స్ సూపర్ స్టార్ మహేష్ బాబు క్యాలెండర్ ఆవిష్కరణ

ముదిగొండ మండలం జనవరి 11 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రంగారావు చేతుల మీదుగా ప్రిన్స్ సూపర్ స్టార్ మహేష్ బాబు 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ షేక్ పాషా,మారుతి వీరయ్య, పేరం గోపి గ్రామ ప్రజలు కోటి,ఉపేందర్,బిక్షపతి, శ్రీను,వంశీ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు ఆర్థిక సాయం చేసిన మంత్రి కోమటిరెడ్డి

మాడుగుల పల్లి జనవరి 11(వాయిస్ టుడే) : మాడ్గులపల్లి గ్రామానికి చెందిన గుండ్లపల్లి సంతోష్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు స్థానిక సర్పంచ్ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రోడ్డు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వైద్య ఆరోగ్య ఖర్చుల కోసం 30,000 రూ. ఆర్థికసహాయం స్థానిక సర్పంచ్ అర్రూరి నరేష్ ఆదివారం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రాల వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నర్సింహా, వూరిబింది సుధీర్,కార్యకర్తలు పాల్గొని సంతోష్ రెడ్డిని పరామర్శించారు.





# పటేల్ ప్రీమియర్ లీగ్ (సీజన్ 3) క్రికెట్ ఫైనల్‌లో రామగుండం విజయం

**- ముఖ్యఅతిథిగా హాజరైన వంగవీటి ఆశ కిరణ్**

**- తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్**

**- మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య**



వేములవాడ,జనవరి 11 (వాయిస్ టుడే) రాష్ట్ర వ్యాప్త పటేల్ క్రికెట్ 3వ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో ఉత్సాహంగా పాల్గొన్న క్రికెట్ టీం సభ్యులు, మున్నూరు కాపు జర్నలిస్టు పోరం రాష్ట అధ్యక్షులు పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ కొత్త లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణం బాలనగర్ గ్రౌండ్ లో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో రామగుండం టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోగా బోయినపల్లి జట్టు బ్యాటింగ్ చేసి 79 పరుగులు చేయగా గోదావరిఖని ఆరు వికెట్లతో ఘన విజయం సాధించింది. బోయినపల్లి జట్టు రన్నర్ గా నిలిచింది. విన్నర్ గా గెలిచిన జట్టుకు 10 వేల నగతు ప్రోత్సాహ బహుమతి రన్నర్ గా గెలిచిన జట్టుకు 5 వేల నగదు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని ఒక్క తాటిపైకి చేర్చుట కోసం ప్రతి సంవత్సరం క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నాం అని తెలిపారు. మున్నూరు కాపుల ఐక్యత కోసం ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగను పురస్కరించుకొని మూడు సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 35 టీంలు నమోదు చేసుకున్నారని తెలిపారు. మున్నూరు కాపు పటేల్స్ యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సోదరులను ఒక్కతాటిపైకి తేవడానికి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ లు నిర్వహించడం వల్ల యువతలో చైతన్యం వస్తుందని తెలిపారు. గెలుపొందిన జట్లకు ప్రథమ,ద్వితీయ బహుమతులను పలువురు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతి అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వచ్చేసిన వంగవీటి మోహన రంగా గారి కూతురు వంగవీటి ఆశ కిరణ్ చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఏఐసిసి జనరల్ సెక్రెటరీ రుద్ర సంతోష్, అమెరికా గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ రజనీకాంత్ సంగాని, జనరల్ సెక్రెటరీ బీసీ ఐక్య వేదిక ప్రెసిడెంట్ పొలాస నరేందర్, చల్లా హరి శంకర్, పోన్నెట్టి శంకర్ జిల్లా మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి, డాక్టర్ బండారి రాజ్ కుమార్, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు బొప్ప దేవన్న, మెడికల్ అసోసియేషన్ నాయకులు, ఇప్పాపూల అజయ్ మాజీ కౌన్సిలర్ , కొప్పుల ప్రసాద్, కొండ కనకయ్య, మారం కుమార్, మాజీ కౌన్సిలర్ మున్నూరు కాపు సత్రం డైరెక్టర్ కూరగాయల మల్లేశం, కొప్పుల ప్రసాద్ పటేల్, తడగొండ మాజీ సర్పంచ్ చందం రమేష్, సంపత్ కుమార్,మడ్లపెల్లి శ్రీనివాస్, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, రాచమల్ల సుగునాకర్, నామల పోశెట్టి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు వంగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్లను బేషరతుగా విధులలోకి తీసుకోవాలి: రొండి శ్రీనివాస్



మాడుగులపల్లి జనవరి 11(వాయిస్ టుడే): గ్రామపంచాయతీ వర్కులను విధుల్లోకి తీసుకోకుండా వేధింపులకు గురి చేయడం సరికాదని సిఐటియు జిల్లా గ్రామపంచాయతీ వర్కర్ లను విధుల్లోకి తీసుకోకుండా వేధింపులకు గురి చేయడం సరైంది కాదని సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండలంలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన దాసరి నర్సయ్య,గజలాపురం గ్రామానికి చెందిన కుక్కమూడి వెంకటయ్యలను కొత్తగా గెలిచిన సర్పంచులు కావాలని కక్షపూరితంగా ఇటీవల విధులకు రానియ్యకుండా అడ్డుకోవడం తో పాటు వేధింపులకు గురి చేయడం మంచిది కాదని అన్నారు,వారిని రాజకీయ పరమైన ఒత్తిళ్లకు గురి చేయకుండా వెంటనే తిరిగి విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారిని విధుల్లో కి తీసుకోని యెడల భారీ ఎత్తున ఉద్యమం చేయడానికి వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఎలిజాల రమేష్,సిఐటియు కమిటీ సభ్యుడు బొల్లంపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

## కోడిపందాలు , పేకాట , అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా కఠిన చర్యలు

**పోలీస్ కమీషనర్ వెల్లడి**

**జిల్లాలోని సరిహద్దు పోలీస్ స్టేషన్ల పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు**



నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ ఆర్మూర్ బోధన్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో పేకాట , కోడిపందాలు , చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి సాయి చైతన్య, ఐపీఎస్., తెలియజేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిరంతర వాహన తనిఖీలు,సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించబడిన కొన్ని ప్రదేశాలలో గస్తీని ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు. మహారాష్ట్ర మరియు నిజామాబాదు కు చుట్ట సరిహద్దు పోలీస్ స్టేషన్లలో పనిచేసే అధికారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. పట్టుబడిన నిందితులపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులందరికి ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని తెలియజేశారు. అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.



## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**నివాళులర్పించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

రాజన్న సిరిసిల్ల జిల్లా; వాయిస్ టుడే; జనవరి 11: రాజన్న సిరిసిల్ల జిల్లాలో వడ్డే ఓబన్న జయంతి వేడుకల ను ఘనం గా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆధ్వర్యం లో వడ్డే ఓబన్న జయంతి వేడుకల ను ఆదివారం నిర్వహించగా, ముందుగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వడ్డే ఓబన్న చిత్రపటానికి పూల మాల లు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా వడ్డే ఓబన్న సేవల ను కొనియాడారు.సమావేశం లో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సౌజన్య, వడ్డెర కుల సంఘం అధ్యక్షులు, ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణీ**

వేములవాడ; వాయిస్ టుడే; జనవరి 11: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ప్రజా ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్ వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో వేములవాడ అర్బన్ మండలం పరిధి లో అర్హులైన 25 మంది లబ్ధి దారులకు 07 లక్షల 95 వేల,వేములవాడ అర్బన్ మండల పరిధిలోని 30 మంది లబ్ధిదా రులకు 8 లక్షల 91 వేల విలువైన ముఖ్యమంత్రి సహయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం పంపిణీ చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.





# నియోజకవర్గ అభివృద్ధియే నా ధ్యేయం

## నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి
## హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు

నాగార్జునసాగర్ జనవరి 11 వాయిస్ టుడే ప్రతినిధి : ప్రపంచ ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే అన్నారు,ఆదివారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పబ్లిక్ హెల్త్ మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా,పైలాన్ కాలనీ పిల్లర్ వద్ద నుంచి జెన్కో చిల్డ్రన్స్ పార్క్ వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,,9వ వార్డు మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,ఓబీసీ నాయకులు జంగన్న,ఉంగరాల శ్రీను,రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి ,మద్దాల భాను,సురేష్,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి,రిబ్బన్ కట్ చేసి రోడ్లను ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందికొండ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు,ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. 40 ఫీట్ల వెడల్పు రోడ్ల వల్ల వ్యాపారు దారుణ దుకాణాలకు ఎలాంటి ఇబ్బందులు కలగదు అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు,నందికొండ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసి,పర్యాటక కేంద్రంగా మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తానన్నారు.

,వార్డులో డ్రైనేజీ,సిసి రోడ్లు విద్యుత్ సౌకర్యాల కొరత లేకుండా పట్టణంలో ఉన్న సమస్యలు పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తామన్నారు,పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు,ముఖ్యంగా డ్యాం సందర్శనకు వచ్చే పర్యాటకులతో పాటు,స్థానిక పట్టణ ప్రజలు గుంతల రోడ్లతో పడుతున్న ఇబ్బందులను గమనించి నాణ్యమైన బీటీ రోడ్ల నిర్మిస్తున్నామన్నారు,రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వేణు ప్రాజెక్టు వివరాలను వెల్లడిస్తూ,ఈ రహదారిని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతాం,ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఈ రహదారిని 40 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్నాం అలాగే వర్షపు నీరు నిలవకుండా రోడ్డుకు ఇరువైపులా శాశ్వత డ్రైనేజీ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నాం,రాత్రి వేళల్లో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా, రహదారి మధ్యలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ వివరించారు నందికొండ పర్యాటక ప్రాంతం కావడంతో,ఇలాంటి విశాలమైన రోడ్లు లైటింగ్ ఏర్పాటు చేయడం వల్ల పట్టణానికి కొత్త శోభ రానుందని వెల్లడించారు,ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన మండల అధ్యక్షులు మెంగని రాజు

రాజన్న సిరిసిల్ల / వాయిస్ టుడే, జనవరి: 11: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మెంగని రాజు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ వార్డు సభ్యులగా ఎన్నుకోబడ్డ మున్నూరు కాపు సభ్యులు మొర్రాయిపల్లె సర్పంచ్ మెంగని శ్రీనివాస్ , వార్డు సభ్యులు ముస్తాబాద్ వరుస సంధ్య, బండి సుమలత. పోతుగల్ ఆది శేకర్, ఆవునూరు బందేల నర్సయ్య. మద్దికుంట బత్తుల దేవేందర్. చికోడు బాధ నరేష్..లను ముస్తాబాద్ పట్టణం కేంద్రంలో సంఘం లో ఘనంగా శాలువతో సన్మానించారు,అనంతరం నేటి పత్రికరంగంలో నిజాయితీగా నిర్భయంగా వార్తలు రాస్తూ అందరితో పేరు మన్నలను పొందుతున్న మేకార్తి పత్రిక శ్రీనివాస్, దబ్బెడ రమేష్ (మన ప్రగతి న్యూస్) పాత్రియలను శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు సభ్యులు రాజకీయ రంగంలో ఎత్తుకు ఎదగాలని అన్నారు,వచ్చే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలని అన్నారు, మున్నూరు కాపులు సత్తా చాటాలని అధిక మెజార్టీతో గెలవాలని కోరారు, కుల బాంధవులు అందరూ కలిసికట్టుగా ఉమ్మడిగా ఉండాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సభ్యులు. బొప్ప నర్సయ్య, అల్లం లక్ష్మణ్, కుక్కల దేవేందర్ ,శీలం స్వామి, మేంగని మనోహర్ ,జిల్లెల్ల మల్లేశం ,తోట ధర్మేందర్, వరద దినేష్ ,లక్ష్మీనారాయణ, రాజం ,మరిపెల్లి మధు, సుధాకర్ ,వరి లక్ష్మణ్, ఆది లక్ష్మణ్, ప్రతాప్, బాలయ్య, నాగరాజు, మెంగని రాజు, దేవేందర్, అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..

## దివ్యాంగ కుటుంబానికి నిత్యావసరాలు అందజేత



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 11: ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఎస్ జీ ఎఫ్) ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీలోని గీతా ఆశ్రమం సమీపంలో ఉన్న కృష్ణ కుమారి దివ్యాంగ కుటుంబానికి (ఆ కుటుంబం లో ముగ్గురు ఆడ పిల్లలు దివ్యాంగులే) ఆదివారం వారికి నిత్యవసరాలు, దుస్తులు, నగదు సహాయంగా అందించడం జరిగింది. భద్రాద్రికొత్తగూడెంజిల్లా ఎస్ జి ఎఫ్ఉమెన్స్ గిల్డ్ అధ్యక్షురాలు డాక్టర్ నూరి మేహరున్నిసా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉమెన్స్ గిల్డ్ ఫౌండర్ లోగాని జ్యోతి రాణి, జిల్లా ప్రతినిధులు జరీనా బీ,కళ్యాణి, అంజలి, కళావతి, ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## యూ ట్యూబ్ ఆర్టిస్ట్, బిగ్బాస్ షోలో పాల్గొన్న మిణుగురి గంగవ్వకు సన్మానం

### బీసీ సాధికారిత సంఘం; పొలాస నరేందర్



వేములవాడ; వాయిస్ టుడే; జనవరి 11 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో మున్నూరు కాపు పటేల్స్ నిర్వహించిన మూడు రోజుల క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా విచ్చేసిన మిణుగురి గంగవ్వ గ్రామము లంబాడిపల్లి, మల్యాల మండలం కు చెందిన యూ ట్యూబ్ ఆర్టిస్ట్ , బిగ్బాస్ షోలో పాల్గొన్న ఆర్టిస్ట్ ను ఈ రోజు మర్యాద పూర్వకంగా వేములవాడ బీసీ సాధికారిత సంఘం కలిసి శాలువా తో సన్మానించడం జరిగింది.సన్మాన కార్యక్రమం లో పొలాస నరేందర్ ఇంచార్జ్ బీసీ సాధికారిత సంఘము ఉత్తర తెలంగాణ జిల్లాలు, ఇల్లందుల వెంకటేష్ పట్టణ బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి, జిల్లా బీసీ నేతలు చింతలకొటీ రామస్వామి గౌడ్ , కత్రోజు ప్రభాకర్, కోరుధాల తిరుపతి తూం రాజు, జంపయ్యలు పాల్గొన్నారు.



## శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న జబర్దస్త్ నటుడు ఫణి

వేములవాడ; వాయిస్ టుడే; జనవరి 11: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవా డ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయ మైన శ్రీ భీమేశ్వర స్వామి ఆల యం లో ప్రముఖ హాస్య నటుడు కవు లూరి వెంకట ఫణి కుమార్ అలియాస్ జబర్దస్త్ ఫణి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా స్వామి వారిని దర్శించు కొని పూజలు ముగించు కున్న అనంతరం ఆలయ మండపం లో వేద పండితులు ఆశీర్వ చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ పర్యవేక్షకులు జి. రాజేందర్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ జబర్దస్త్ ఫణి కి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# కొలనూర్ – రామన్న పేట కల్వర్టు పనులకు మోక్షం

### రూ. కోటి 90 లక్షలతో వంతెనల నిర్మాణం

### ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో నెరవేరిన దశాబ్దాల కల



కోనరావు పేట మండలం; వాయిస్ టుడే;జనవరి 11: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం లోని కోనరావు పేట మండలం కొలనూర్, రామన్నపేట గ్రామస్థుల ఏళ్ల నాటి నిరీక్షణ కు ఎట్టకేలకు తెరపడింది. ఈ రెండు గ్రామాల మధ్య రాకపోకలకు ఆటంకం గా మారిన సమస్యను పరిష్కరిస్తూ, రూ. కోటి 90 లక్షల వ్యయం తో చేపట్ట నున్న రెండు కల్వర్టుల నిర్మాణ పనులు ఆదివారం లాంఛనంగా ప్రారంభమ య్యాయి. కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దల సమక్షం లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సమస్య ను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేరుగా శాసనసభ (అసెంబ్లీ) దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందుల ను ముఖ్యమంత్రి కి వివరించి, ప్రత్యేక నిధులను మంజూరు చేయించడం లో ఆయన కీలక పాత్ర పోషించారు.

### తీరనున్న రవాణా కష్టాలు

ప్రస్తుతం ప్రారంభమైన ఈ కల్వర్టు పనులు పూర్తయితే కొలనూర్, రామన్నపేట మధ్య రవాణా వ్యవస్థ మెరుగుపడటమే కాకుండా, ముఖ్యంగా వర్షాకాలంలో వాగులు ఉప్పొంగి నప్పుడు ప్రజలు ఎదుర్కొనే నరకయాతన నుంచి శాశ్వత విముక్తి లభించనుంది.తమ గోడును ఆలకించి, అసెంబ్లీ సాక్షిగా పోరాడి నిధులు సాధించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలే వారధి

### నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

నాగార్జునసాగర్ జనవరి 11 వాయిస్ టుడే ప్రతినిధి: నిజాయితీతో కూడిన జర్నలిజం సమాజానికి వెలుగునిస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ పట్టణంలోని తన నివాసంలో తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కలం సమాజపు గమనాన్ని మారుస్తుంది అక్షరం వెనుక ఉన్న ఆశయం పవిత్రమైనప్పుడు, ఆ పత్రిక జనహృదయాల్లో శాశ్వత స్థానం సంపాదిస్తుంది ప్రజల పక్షాన నిలబడి అలుపెరగని పోరాటం చేస్తున్న ప్రజా జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక క్షేత్రస్థాయిలో సామాన్యుడు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తోంది,ప్రజల పక్షాన నిలబడటం అభినందనీయం, అని ఆయన కొనియాడారు,ఈ కార్యక్రమంలో పత్రికా నాగార్జునసాగర్ ప్రతినిధి అప్పారావు,, సుబ్బన్న పాల్గొన్నారు.



## బీసీ భవనంలో నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

### అధ్యక్షులు పిల్లలమర్రి రవికుమార్

మిర్యాలగూడ జనవరి 11( వాయిస్ టుడే): పట్టణంలోని బీసీ భవనంలో పద్మశాలి నూతన క్యాలెండర్ ను సంఘ అధ్యక్షులు పిల్లలమర్రి రవి కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ పద్మశాలి హక్కులకు ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు రావాలి అలాగే ప్రభుత్వం నుండి వచ్చే ఫలాలన్నీ పద్మశాలి కుటుంబ సభ్యులకు అందే విధంగా కృషి చేస్తాను అని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణకి విచ్చేసిన బీసీ బంధువులకు పద్మశాలి కుటుంబ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రావిరాల ప్రకాష్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టిపోలు రమేష్ స్టీరింగ్ కమిటీ సభ్యులు రాపోలు సత్యనారాయణ చెరువుపల్లి పట్టాభి ఉపాధ్యక్షులు నక్క సత్యం దయాకర్ కిరణ్ సతీష్ కార్యదర్శులు పున్న శ్రీనివాస్ కర్నాటి ఆంజనేయులు గంజి బిక్షం కోశాధికారి చిలుకూరి అశోక్. జెలా శంకరయ్య బీసీ జేఏసీ నాయకులు దాసరాజు జయరాజు లింగంపల్లి చిరంజీవి చేగొండి మురళి యాదవ్ జంజీరాల నాగరాజు సిరిసిల్ల శ్రీనివాస్ దేవులపల్లి శంకర్ సైదులు పోశం పూర్ణచందర్ ఆంజనేయులు గుర్రం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధి నా ధ్యేయం

### గారకుంట పాలెం సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్

మాడ్గులపల్లి జనవరి 11 (వాయిస్ టుడే) : గ్రామ అభివృద్ధిని నా ధ్యేయం అని గారకుంటపాలెం సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడుగులపల్లి మండలం లోని గార్లకుంటపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ గ్రామ అభివృద్ధి కొరకు గ్రామంలోని స్తంభాలకు వీధి లైట్లు కోసం సుమారు 30000 వేల రూపాయలు తన సొంత ఖర్చు లతో వీధి లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలపై ప్రత్యక దృష్టిసారించి, ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ, నిరంతరం ప్రజా సేవే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.

## టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 11: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టెట్ పరీక్షలు ఆదివారం అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెషన్-I లో మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 89 మంది హాజరై, 11 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అలాగే సెషన్-II లో కూడా మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 88 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరై, 12 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు నియమించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించడంతో పరీక్షలు ప్రశాంతంగా పూర్తయ్యాయని తెలిపారు. జిల్లా యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు తీసుకోవడం వల్ల టెట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం 12 జనవరి 2026



## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి

వేములవాడ; వాయిస్ టుడే; జనవరి 11 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అను బంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం లో ఆదివారం రోజున భక్తుల రద్దీ నెలకొంది.సమ్మక్క-- సారలమ్మ జాతర ప్రారంభం కావడం తో ఉదయాన్నే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు స్వామి వారికి ప్రియతమైన కోడె మొక్కులు చెల్లించుకుని, అనంతరం అభిషేకాలు, అర్చనలు, వివిధ పూజా హక్కులు భక్తి శ్రద్ధల తో నిర్వహించారు.




## గ్రామపంచాయతీ సెక్రటరీ రాజన్న కుమారుని జన్మదిన వేడుకలు

ఝరాసంగం జనవరి 11 (వాయిస్ టుడే): ఝరాసంగం మండలం ప్యాలవరం గ్రామ పంచాయితీ సెక్రటరీ రాజన్న. కుమారుని జన్మదిన వేడుకలో పాల్గొన్న యువనాయకులు మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాయికోటి నర్సింలు, డాక్టర్ జాన్ శ్రీకాంత్, కొల్లూరు సర్పంచ్ చింతలగట్టు శివరాజ్, సాక్షి న్యూస్ రిపోర్టర్ రాజశేఖర్ పాటిల్,ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రాంపూర్ ప్రకాష్,కొల్లూరు వార్డు సభ్యులు వై నగేష్,మాజీ వార్డు సభ్యులు ఎం విష్ణు, ఆశీర్వాదం,సాగర్ తధితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభకాంక్షలు తెలియజేసారు.



## సర్పంచ్ శివన్న ను శాలువాతో సన్మానించిన బహుజన సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షురాలు మానియర్ పల్లి నర్సమ్మ

ఝరాసంగం జనవరి 11 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల పరిధిలోని కొల్లూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఇటీవల సర్పంచ్ గా ఎన్నికైన చింతల్ గట్టు శివరాజ్( శివన్న) కు బహుజన సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షురాలు మానియర్ పల్లి నర్సమ్మ శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ శివన్న గారు బి ఎస్ ఎస్ అధ్యక్షులు గా పని చేసి పలువురి మన్నలను పొందిన నాయకులు శివన్న అని అన్నారు. అదేవిదంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేశారు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఝరాసంగం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయికోటి నర్సిములు జర్నలిస్ట్ లు మాణిక్ పటేల్ చందు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు

### హుజూర్‌నగర్ ఎస్.ఐ బండి మోహన్

హుజూర్ నగర్ జనవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనా మాంజా విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. పట్టణంలో చైనా మాంజా విక్రయించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హుజూర్ నగర్ పట్టణ ఎస్.ఐ బండి మోహన్ హెచ్చరించారు.ఆదివారం తన సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు గాలిపటాల దుకాణాల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు: చైనా మాంజా వల్ల ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులకు, గాలిలో ఎగిరే పక్షులకు తీవ్రమైన గాయాలు కావడమే కాకుండా ప్రాణాపాయం సంభవిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, దుకాణాలను వెంటనే సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. అలాగే పండుగ వేళ పిల్లలకు గాలిపటాలు కొనిచ్చే సమయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణాంతకమైన చైనా మాంజాను కొనివ్వకూడదని కోరారు. పర్యావరణానికి, ప్రాణికోటికి హాని కలిగించే వస్తువులను విస్మరించి, సంప్రదాయ పద్ధతుల్లో పండుగను సురక్షితంగా జరుపుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# క్రీడాలకు ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకటి శ్రీహరి

### అట్టహాసంగా ప్రారంభమైన జాతీయ స్థాయి సీనియర్ ఖోఖో పోటీలు

### అన్ని తనై ముందుండి నడిపిస్తున్న జంగా రాఘవ రెడ్డి

కాజీపేట, వాయిస్ టుడే: తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్రీడాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నదని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,క్రీడల శాఖా మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం 58వ జాతీయ స్థాయి సీనియర్ ఖోఖో పోటీలు కాజీపేట రైల్వే స్టేడియం లో సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ 58వ జాతీయ స్థాయి సీనియర్ ఖోఖో పోటీలను రాష్ట్ర



మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,వాకిటి శ్రీహరి,తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్,తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రెసిడెంట్ జంగా రాఘవ రెడ్డి కలసి ప్రారంభించారు. ముందుగా వారు క్రీడాపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వివిధ రాష్ట్రాల జట్ల క్రీడాకారులతో కలసి మార్చ్‌పాస్ట్ నిర్వహించి మంత్రులకు గౌరవవందనం సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత,విద్యార్థులు చదువు తో పాటు క్రీడల పై ధ్రుష్టి పెట్టాలని,ఖోఖో పోటీలు ఖాజీపేట లో ప్రారంభం కావడం మంచి పరిణామం అన్నారు. తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రెసిడెంట్ జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ వరంగల్,కాజీపేట ప్రాంతం క్రీడలకు పుట్టినిల్లు అని ఎంతో మంది జాతీయ,అంతర్జాతీయ క్రీడాకారులు తయారు చేసిన ఘనత వరంగల్ కు దక్కుతుందని అన్నారు. అంత్యంత ప్రతిష్టత్మకంగా ఈ క్రీడాలను నిర్వహణ భాద్యతలను తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్,తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రెసిడెంట్ జంగా రాఘవ రెడ్డి ముందుండి నిర్వహించడం మంత్రులు క్రీడాభిమానులు జంగా రాఘవ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాదవ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారణ,ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య,స్పోర్ట్స్‌చైర్మన్ శివశేనా రెడ్డి పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హుజూర్‌నగర్ జనవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్‌నగర్ పట్టణంలోని వివేకవర్ధిని జూనియర్ డిగ్రీ కళాశాలలో 2000 నుండి 2005 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక స్వర్ణవేదిక ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా జరిగింది. కళాశాలలో ఇంటర్ చదివిన సైన్స్ గ్రూప్ విద్యార్థులంతా 24 ఏళ్ల తర్వాత మళ్లీ కలిశారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని తమ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కళాశాలలో తమకు చదువు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాబోధన చేసిన గురువులు మధిర ప్రతాపరెడ్డి, మంచికంటి సత్యనారాయణ, బెల్లంకొండ ప్రసాద్, షేక్ నాగుల్ మీరా, సిరికొండ శ్రీనివాస్, మద్దూరి వెంకటరెడ్డి, కాశీంసాహెబ్, రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## దుగ్యాల సేవలు చిరస్మరణీయం

తొర్రూరు, జనవరి 11 వాయిస్ టుడే : మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి (పాత చెన్నూరు) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు వర్ధంతిని పురస్కరించుకొని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో వేడుకలు నిర్వహించారు. జయంతి వేడుకల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ బీఏఎంఎస్ చదివిన దుగ్యాల శ్రీనివాసరావు తొలినాళ్లలో వైద్యుడిగా సేవలు అందించారని, తదనంతరం రాజకీయాల్లో అడుగిడి పంథిని పిఏసిఎస్ చైర్మన్ గా రాజకీయాల్లో తొలి అడుగు వేశారన్నారు. 2004లో చెన్నూరు నియోజకవర్గ (ప్రస్తుత పాలకుర్తి) శాసనసభ్యుడిగా 13 రోజుల్లోనే అఖండ మెజారిటీతో గెలుపొంది కొత్త చరిత్ర లిఖించాడన్నారు. పాత చెన్నూరు, ప్రస్తుత పాలకుర్తి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని తెలిపారు.తొర్రూరు ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ సివిల్ కోర్టు,గిరిజన తండాలకు, మారుమూల గ్రామాలకు రహదారుల ఏర్పాటు, వందల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత దుగ్యాలకే దక్కిందన్నారు.ప్రజా నాయకుడు మృతిచెందినా ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు.దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల అభిమానులు మిట్టకోల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, తాళ్ల పెల్లి బిక్షపతి గౌడ్, మంగళపల్లి యాకయ్య, కృష్ణ, రాజు, సమ్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## ఓసీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

తొర్రూరు, జనవరి 11 వాయిస్ టుడే : ఓసీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తొర్రూరు ఓసి జేఏసీ బాధ్యుడు ముద్దం విక్రమ్ రెడ్డి అన్నారు. ఓసి జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించే ఓసీల సింహ గర్జన భారీ బహిరంగ సభకు ఆదివారం తొర్రూరు మండలంలోని పలు ప్రాంతాల నుంచి ఓసి నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ఓసీలకు ఎస్సీ, ఎస్టీ, బీసీల మాదిరి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ఓపెన్ కేటగిరిలో అన్ని సామాజిక వర్గాలు పోటీ పడడం వల్ల ఓసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. సామాజిక వివక్షత అంతమొందుతుందని , ప్రస్తుతం ఆర్థిక వివక్షత కొనసాగుతుందన్నారు. ఆర్థిక వెనకబాటు కోణంలో రిజర్వేషన్ ఫలాలు అందించాలన్నారు.

సామాజిక భద్రత కోసమే ఓసీల పోరాటమని, ఓసీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఓసి, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని ఐదు సంవత్సరాల కాల పరిమితి కలిగి ఉండాలన్నారు. విద్యా ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుండి 70 మార్కులకు తగ్గించాలన్నారు. ఓసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫతేపురం సర్పంచ్ ఇట్టె మాధవరెడ్డి,నాయకులు ప్రొద్దుటూరి గౌరీ శంకర్,మచ్చ సురేష్, లేగల వెంకట్ రెడ్డి,రావుల అనిల్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి,జక్కుల రామ్ రెడ్డి,అనుమాండ్ల సుధాకర్ రెడ్డి , సోమిరెడ్డి,సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి



వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 11 : వరంగల్ తూర్పు రంగసాయ పేట లో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ 2026 పోటీలను గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి టాస్ వేసి పోటీలను ప్రారంభించరు.

అనంతరం క్రీడాకారులతో కరచాలనం చేసి యూవత చదువు తో పాటు ఆటలలో రాణించి జిల్లా కు రాష్ట్రనికి మంచి పేరు తేవాలని క్రీడాకారులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి పోటీ లను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ పోటీల నిర్వహకులు సి తరుణ్, పి సందీప్ డి కిషోర్,ఆర్కె దిలీప్ కార్యక్రమంలో పాల్గొన్నారు...




## కివి పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 12 : తెలుగు రాష్ట్రాల ముఖ్యంగా తెలుగు వారికి సంబంధించి అతి ముఖ్యమైన పండుగలలో ఒకటి సంక్రాంతి మన కాలగమనాన్ని అనుసరించి జరుపుకునే ఈ ముఖ్యమైనటువంటి పండగ సంక్రాంతి దీని విశిష్టతను విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేస్తూ సంక్రాంతి పర్వదినం యొక్క విశిష్టత మరియు ప్రాముఖ్యతను, విద్యార్థులకు తెలిసేలా సంక్రాంతి సంబరాలు కివి పాఠశాలలో అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అందమైన రంగవల్లులతో పాఠశాల ప్రాంగణాన్ని అలంకరించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థినీ లకు ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీల లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసిరజిని ఇతర అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## న్యూ కౌటిల్యాస్ ఆమెన్ హై స్కూల్‌లో ముగ్గుల పోటీలు

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 11: అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్లో విద్యార్థినీ లకు సంక్రాతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీల ను నిర్వహించడం జరిగింది.ఈ పోటీల కు పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత అధ్యక్షతన పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నది. ముఖ్య అతిథి కోడం శ్రీధర్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన ముంగిట్లో ముగ్గులతో అలంకరించి గొబ్బెమ్మలతో అలంకరించడం వలన సంస్కృతి సంప్రదాయాలను మన భావిభారత పిల్లలకు పరిచయం చేసినట్లు అవుతుందన్నారు. సబిత మాట్లాడుతూ , సూర్యుడు మకరరాశి లోకి ప్రవేశించే శుభ తరుణమే సంక్రాంతి అన్నారు. సంక్రాంతి ముంగిళ్లలో ఉంచే గొబ్బెమ్మలు, పూజా ద్రవ్యాలు పలు వ్యాధుల నుంచి రక్షణను కలిగిస్తాయన్నారు. ఆయా కాలాలలో వచ్చే వ్యాధుల నుంచి శారీరక రుగ్మతల నుంచి రక్షించుకునే నేపద్యమే సంక్రాంతి పిండి వంటలు అని అన్నారు. పండుగలను భవిష్యత్తు తరాలకు అందిస్తూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పాఠశాలలో ముగ్గుల పోటీల ను నిర్వహించడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. దాదాపుగా 125 మంది విద్యార్థినిలు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారని అయన అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు .